


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 19 ఆగస్టు 2024 11పేజీలు


# అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక "రాఖీ"



- శశి దేవి- ఇంద్రుని, ద్రౌపతి-శ్రీకృష్ణుల అనుబంధం
- నాటి నుండి నేటి వరకు ఆచారం
- 'రాఖీ' తో బలపడుతున్న అనుబంధాలు
- నేడే రాఖీ పౌర్ణమి..



సూర్య కాల్వ శ్రీరాంపూర్

అన్నా తమ్ముళ్లు జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శ్రావణమాసం పౌర్ణమి నాడు మనస్ఫూర్తిగా కోరుతూ ఆనందోత్సవాల మధ్య చేతికి "రక్షా" కట్టి, నుదుట తిలకం దిద్ది, సీట్లు తినిపించి జీవితాన్ని సుఖమయంగా గడపాలని సోదరీమణులు అన్నాతమ్ములను ఆశీర్వదించడమే 'రక్షాబంధన్' పండుగ. సనాతన ధర్మం నుండి నేటి వరకు అన్నాతమ్ముళ్ల అక్కాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు బంధమే రక్షాబంధన్ పండుగను జరుపుకుంటారు. 2లో



### బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న

# పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



సూర్య కరీంనగర్ ప్రతినిధి

బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పటి తెలిపారు. ఆదివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు (మిగతా 2లో)

### బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే

# కర్మ బిజెపికి లేదు

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

సూర్య రాజన్న సిరిసిల్ల 2లో..



### గంజాయి కిట్ల సహాయంతో రెండు రోజులలో

# ఆరుగురు నిందితుల అరెస్ట్

- జిల్లాలో విస్తృతంగా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్‌లు
- నిందితుల నుండి 600 గ్రాముల గంజాయి స్వాధీనం.
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి పై ఉక్కు పాదం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల






రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు






TEA KINGS
Koduri Laxman goud
CHAIRMAN
Hyderabad
Branch office:- Karimnagar

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక "రాఖీ"

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సోదరీమణులు అన్నా, తమ్ముడికి ప్రతి ఏటా శ్రావణమాసం పౌర్ణమి రోజు రాఖీలు కట్టి అన్నా చెల్లెల మధ్య అనుబంధాన్ని చాటి చెప్పే పండుగే రాఖీ పండుగ. పల్లెలు, పట్టణాలు, నగరాలు కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్న బారతీయులంతా రాఖీ రోజు వచ్చిందా అని కేలండర్ తిరగేస్తారు. రక్త సంబంధం ఉన్నా, లేకున్నా అన్నా చెల్లెళ్ళుగా , అక్కా తమ్ముళ్ళుగా బంధాలని పంచి పెంచే పండుగ రాఖీ పండుగ. కుల మతాలకు అతీతంగా చేసుకునే వేడుక ఇది. నువ్వే నాకు రక్ష... నేను నీకు రక్ష అంటూ... ఎల్లలు ఎరుగని వాత్సల్యం, అనురాగం, ఆప్యాయతతో కలకాలం చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతీ సోదరి తన రక్త సంబంధాన్ని, రక్షానబంధనంతో ముడి వేస్తూ కోరుకుంటుంది. సోదరుడి మణికట్టు పై సోదరి కట్టే రక్షా బంధన దారాలు అనురాగాల మొగ్గలుతోడిగి ఆప్యాయతా కుసుమాలు వికసించి, వాత్సల్య పరిమళాలు వెదజల్లుతాయి. అడుగడుగున ఆనందం పంచే రక్షాబంధన్ వేడుకలను చెల్లెల ను ఆటపట్టించే అన్నయ్యలు, తమ్ముళ్లతో తమాషా చేసే అక్కయ్యలు ఉంటారు.మండలంలో మహిళలంతా సోదరులకు, సోదర సమానులు కు రాఖీ కట్టి సోదరులకు ఆశీర్వాదం అందజేసి, సోదరులు అందజేసిన తాంబూలాలు స్వీకరించి, నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష అంటూ రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు.

**-మహాభారతంలో రాఖి.**

రాఖీ పండుగ ఈ నాటిది కాదు.. దీని మూలం మహా భారతం లోనే ఉంది. శ్రీ క్రుష్ణునికి శ్రుత దేవి అనే మేనత్త ఉండేది. ఆమెకు "శిశు పాలుడు" అనే విక్రుతమైన పిల్లవాడు పుట్టాడు. ఎవరి చేతి తగిలి తే అతను సాధారణంగా మారిపోతాడో అతని చేతిలోనే శిశుపాలుడు మరణిస్తాడని అప్పటి పెద్దలు చెబుతారు. ఒక రోజు శ్రుతదేవి ఇంటికి శ్రీ క్రుష్ణుడు వచ్చాడు. అతని చేతిలోనే శిశుపాలుని ఉంచగానే చక్కటి పిల్లవాడిగా మారిపోయాడు. పిల్లవాడు మామూలు రూపానికి వచ్చాడని మొదట సంతోషించి నా, అతని చావు శ్రీ క్రుష్ణుని చేతిలో ఉందని తెలిపోవడంతో శ్రుత దేవి భయపడి పోయింది. శిశుపాలుడు "చేది" అనే రాజ్యానికి వారసుడయ్యాడు. ఒక రాజ్యానికి రాజు అయినా ఎంతో దుర్మార్గంగా ప్రవర్తించేవాడు.శిశుపాలుని వంద తప్పులు పూర్తవడంతో తన సుదర్శన చక్రంను వదులుతాడు శ్రీ క్రుష్ణుడు. ఆ క్రమంలో శ్రీ క్రుష్ణుని వేలు కూడా కాస్త తెగుతుంది. అక్కడ ఉన్న ద్రౌపది తన చీర



కోంగును చించి శ్రీ క్రుష్ణుని వేలుకు రక్షగా చుట్టింది. నన్ను అన్నగా భావించి ఆదుకున్నావు కాబట్టి నీకు ఎలాంటి ప్రమాదం వచ్చినా నన్ను తలుచుకో! వెంటనే నిన్ను ఆదుకుంటాను అని అభయమిచ్చాడు శ్రీ క్రుష్ణుడు. ఈ సంఘటనే రక్షా బంధనానికి నాంది గా నిలిచింది. అప్పటి నుండి శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున అక్కా చెల్లెళ్ళంతా,తన అన్న దమ్ములకు రాతిని కడుతారు.అందుకు బదులుగా వాళ్ళని జీవితాంతం కంటికి రెప్పలా కాపాడుకుంటానని వాగ్దానం చేస్తారు సోదరులు. ఇంకా రాఖీ ప్రస్తావన అనేక సందర్భాలలో, పురాణాలలో ఉంది. దేవదానవ యుద్ధంలో ఇంద్రుడికి విజయం కలగాలని శచీదేవి రక్ష ను కడుతుకడుతుంది. అలెగ్జాండర్ పురుషోత్తముని తో దండయాత్ర చేసే సమయంలో పురుషోత్తముని ధైర్య సాహసాల గురించి తెలుసుకున్న అలెగ్జాండర్ భార్య రుక్సానా తన భర్త క్షేమం కోరి పురుషోత్తమునికి రాఖీ కడుతుంది.ఈ కారణంగానే యుద్ధంలో ఓడిన అలెగ్జాండర్ ను చంపకుండా వదిలేస్తాడు పురుషోత్తముడు. పురాణ కాలంలో రాజులు ఏదైనా యుద్దానికి వెళ్ళేముందు, ఏదైనా కార్యంను తల పెట్టే ముందు, రక్షను కట్టించుకొని కార్యాన్ని ప్రారంభించి విజయాన్ని పొందేవారు. రాఖీ పౌర్ణమి రోజు కట్టే రక్ష లో అసామాన్యమైన శక్తి ఉంటుందని ఆనాటి నుండి నేటి వరకు ప్రజల యొక్క ప్రగాఢ విశ్వాసం.

**-రక్షాబంధన్ విశిష్టత.**

పురాణాలు చెప్పిన సాంప్రదాయం ప్రకారం పొద్దున్నే లేచి, తలంటు స్నానం చేసి, రక్షను పూజించాలి. ఆ తరువాత అన్న దమ్ములకు నుదుటిన తిలకం దిద్ది శ్రావణ పౌర్ణమి రోజున మధ్యాహ్నం సమయంలో రాఖీ ని కట్టాలని శాస్త్రాలు చెపుతున్నాయి. ఆ తర్వాత నోరు తీపి చేయడం సంప్రదాయం. మనం చేసే ప్రతి పనికి కర్మ సాక్షి ఆ సూర్య నారాయణుడు. మధ్యాహ్నం వేళ ఆ సూర్య నారాయణుని కిరణాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అంతటి తేజస్సు ఆ, రాఖీ లో ఇమిడి ఉంటుందని, ఆ సమయంలోనే రాఖీ ని కట్టించుకోవాలన్నది శాస్త్రం చెపుతుంది. పెళ్ళి అయిన ఆడపడుచులు తమ పుట్టింటికి వెళ్ళి సోదరులకు రాఖీ కట్టడం మన సంప్రదాయంలో ఆచారంగా వస్తుంది.

**-మరుపు రానిది, మరువలేనిది రక్షాబంధన్.**

దూర ప్రాంతాల్లో ఉన్న రావడానికి వీలుగాని సోదరీమణులు రాఖీలను కొరియర్, పార్సిల్, పోస్టుల ద్వారా పంపిస్తూ దగ్గరలో ఉన్నవారితో రాఖీలు కట్టించి వారి అన్నాచెల్లెల ఆప్యాయతను పంచుకుంటున్నారు. ఉద్యోగ, ఇతర కారణాల దృష్ట్యా రావడానికి వీలుగాని సోదరీమణులు పంపిన రాఖీ ని సోదరులకు ఫోన్ చేసి అన్నా రాఖీ పంపాను కట్టుకోమని ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు. భారతదేశం సాంప్రదాయం, పురాణాల విశిష్టతను మరిచిపోకుండా భారతదేశ స్త్రీలంతా ఈ రాఖీ వేడుకను పండుగల జరుపుకోవడం మన దేశ ఔన్నత్యాన్ని కి ప్రతీకగా నిలుస్తుంది.

**-పాశ్చాత్య ధోరణులకు అనుగుణంగా.**

మారుతున్న పాశ్చాత్య దూరనులకు అనుగుణ ంగానే రాఖీ పండుగలోనూ మార్పులు సంతరించు కుంటున్నాయి. గతంలో కరోనా సమయంలో పలువురు అక్క చెల్లెలు తమ సోదరులకు శానిటైజర్ లు, మాస్కులు ఇలా విభిన్నమైన రీతుల్లో హెల్మెట్స్ లను పంపించి వార్తల్లో నిలిచారు. దూరప్రాంతాల్లో ఉన్నవారికి ముందు గానే రాఖీని పోస్టులో పంపుతున్నారు వారి సంక్షేమం భద్రతను కోరుతూ సందేశాన్ని పంపుతు న్నారు. మార్కెట్లో వందల కొద్ది కొత్త కొత్త రకాల రాఖీలు దర్శనం ఇస్తున్నాయి. నూతనమైన రాఖీల కొనుగోలుపై మహిళలు ఆసక్తి చూపుతున్నారు.

**-రాఖి పండుగ అంటే చెప్పలేని ఆనందం.**

**- డొంకెన విజయ (మాజీ సర్పంచ్, కునారం)..**



ఆడపడుచులకు రాఖీ పండుగ వచ్చిందంటే ఎంతో చెప్పలేని ఆనందంగా ఉంటుంది .రక్షాబంధన్ పండుగ ఆడపడుచులకు ప్రత్యేకము సోదరులకు రాఖీ కట్టేందుకు ఈరోజు కోసం ఎదురు అన్నదమ్ముల ఇంటికి వెళ్లడం లేదా వారే ఇంటికి వచ్చి ఎంతో సంతోషంగా రాఖీని కట్టించుకుంటారు.అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండగ ప్రతీకగా ని లుస్తుంది. రాఖీ పౌర్ణమి సోదర, సోద రీమణుల్లో ఆనందాలు నింపే రోజు. అన్నా చెల్లెలు ఎల్లలు దాటి విదేశాల్లో ఉన్నప్పటికీ రాఖీతో అనుబంధాలు బలపడతాయి.

# బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకునే కర్మ బిజెపికి లేదు

**- సిరిసిల్లలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ - 6 గ్యారంటీల అమలు పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ పార్టీ 'విలీన' డ్రామాలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అవినీతి పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించిన బండి సంజయ్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా చండీ యాగానికి హాజరై మీడియాతో ఆయన మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్ పేరెత్తితేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి ఉందని,బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్ కే ఉందన్న బండి సంజయ్ 6 గ్యారంటీల అమలును పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ విలీన గ్డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. రుణమాఫీపై కాంగ్రెస్ మాట తప్పిందన్న బండి సంజయ్,64 లక్షల మంది రుణాలు తీసుకుంటే 22 లక్షల మందికే మాఫీ చేస్తారా? అని ప్రశ్నించారు. రైతులందరికీ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి,ఎన్నికల్లో 40 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని



ప్రకటించి,బడ్జెట్లో రూ.26 వేలు కేటాయించి, చివరకు రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని విమర్శించారు. రుణమాఫీ కాక రైతులు కాంగ్రెస్ దిష్టిబొమ్మలు కాల్చేస్తున్నా పట్టించుకోరా అని ప్రశ్నించిన ఆయన, కాంగ్రెస్ మోసాలు ప్రజలకు అర్ధమైనయని తెలిసే విలీన డ్రామా లాడుతూ చర్చను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తానని రైతులని మోసం చేసిందని దగాకోరు కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు చెబుతూ మోసం చేస్తోందని ఆరోపి ంచారు. లోన్ తీసుకున్న రైతులకు క్లియరెన్స్ సర్టిఫికెట్ రాకుంటే భవిష్యత్ లో ఎలాంటి రుణం పొందలేరనే విషయం గుర్తుంచుక ోవాలని,ప్రభుత్వం రైతులకు వెంటనే బ్యాంక్ లనుండి క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇప్పించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలు, తులం బంగారంసహా 6 గ్యారంటీలు ఇప్పటికీ అమలు చేయలేదని,30 వేల ఉద్యోగాలని 12 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం అద్దాల మేడలో కూర్చొని ప్రజలకు అన్ని చేశాం అని ప్రచారం చేసుకుంటుందని,రైతు భరోసా, బోనస్, రుణమాఫీ చేస్తా అని చేయలేదన్నారు. రైతులు అమాయకులు కాదని, వారు దుఃఖం లో ఉన్నారన్న బండి సంజయ్ రైతులకు భరోసా కల్పించడంతో పాటు వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక ఎకరానికి 20 వేల రూపాయల సహకారం చేస్తుందని పేర్కొన్న బండి సంజయ్, రాష్ట్ర ప్రభుత్వం ఎంత మందికి రైతుల రుణమాఫీ చేశారు? ఇంకెంత మందికి రుణమాఫీ అందలేదనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# గంజాయి కిట్ల సహాయంతో రెండు రోజులలో ఆరుగురు నిందుతుల అరెస్ట్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు విస్తృతంగా గంజాయి కిట్ల సహాయంతో తనిఖీలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గత రెండు రోజుల వ్యవధిలో అరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 600 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.గంజాయికి అలవాటు పడిన వారు, గంజాయి విక్రయించేవారు తస్మాత్ జాగ్రత్త అని ఎస్ పి హెచ్చరించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడాని పోలీస్ శాఖ విస్తృత కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పింస్తుదని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.
జిల్లాలో విస్తృతంగా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు చేస్తూ గంజాయి సేవించే వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని, గడించిన రెండు రోజుల వ్యవధిలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరూ నిందుతులు ఒల్లెపు వంశీ,ఒల్లెపు బీమ్రాజ్ అదులోకి తీసుకొని వారి వద్ద 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు నిందుతులు గాజులవేణి అరుణ్,అజ్మీర వికాస్ లను అదులోకి తీసుకొని వారి వద్ద 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.తంగాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఇద్దరు నిందుతులు లింగం సాయి, గంగాధర సాగర్ లను అదులోకి తీసుకొని వారి వద్ద 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ వివరించారు.గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా టాస్కోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పి ప్రజలను కోరారు,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వెల్లడించారు.

# బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్వాయి పాపన్న సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని కలెక్టర్ తెలిపారు
.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ ఇతర ఉన్నత అధికారులు, బీసీ సంఘాల నాయకులు,పాల్గొన్నారు.

# నలభై ఐదు శాతం మందికే రుణమాఫీ చేశారు

**- మిగతా రైతులకు సర్కారు శఠగోపం పెట్టొద్దు**

**- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 న రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన 8 నెలలకు 45 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొదట 41వేల కోట్లు రుణమాఫీ కి అవసరమని చెప్పి ,కేబినెట్ భేటీలో 31 వేల కోట్లు అన్నారు.ఇప్పుడు కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోయకపోవడంతో ఇప్పుడు ఉత్తర తెలంగాణ ఎడారిగా మారే అవకాశం ఉంది అని అన్నారు.ఇప్పటి వరకు 60 శాతం మాత్రమే పంటలు సాగు చేశారు.కొన్ని జిల్లాల్లో 40శాతం కూడా పంటలు సాగు చేయలేదు..ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఈ ఖరీఫ్ సీజన్ లో పంటల సాగు తగ్గింది.. వచ్చే యాసంగి సీజన్ లో కనీసం 20నుంచి 30శాతం కూడా పంటల సాగు అయ్యే అవకాశం లేదు అని అన్నారు.పదేళ్లు తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ ఉన్నన్ని రోజులు ఎర్రటి ఎండల్లో కూడా చెరువులు మత్తలు దూకాయి. కాంగ్రెస్ ఎనిమిది నెలల పాలనలో వర్షాకాలంలో కూడా చెరువుల్లో చుక్క నీరు లేకుండా పోయింది అని అన్నారు తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం పంపులను ఆన్ చేసి ప్రాజెక్టులన్ని నింపాలి అని అన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించి నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా నేడు అల్గునూర్ చౌరస్తాలో ని మనేర్ బ్రిడ్జి అనుకొని ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి తెలంగాణ గౌడ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ మనకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న బహుజన నాయకుడిగా కుతుబ్షాహీలపైన భూస్వాముల పైన బహుజన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటను జయించి తన సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసిన ఒక గొప్ప యోధుడిగా సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర పుటల్లో నిలిచిపోతారని కొనియాడారు. భవిష్యత్ తరాలకి ప్రస్తుత యువతరానికి సర్వాయి పాపన్న జీవితం ఆదర్శం తీసుకోవాలని కోరారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ సర్దార్ సర్వయి పాపన్న మహారాజ్ తొలి తెలుగు బహుజన చక్రవర్తి ఒక కులం, ఒక మతం కోసం కాకుండా అన్ని బహుజన కులాల్ని ఐక్యం చేసి 365 సంవత్సరాల క్రితమే బహుజన రాజ్యం కోసం బాటలు వేసినా మహానుభావుడు శ్రీ శ్రీ సర్దార్ సర్వయి పాపన్న 374 వ జయంతిని పురస్కరించుకొని ప్రతి పట్టణ, గ్రామాల్లో, ఊరు వాడల్లో పార్టీలకు అతీతంగా బహుజన వీరుడి జయంతిని జరపాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కాటమయ్య రక్ష కవచం సేఫ్టీ మొక్కు ప్రతి గీత కార్మికునికి ఆత్మస్థైర్యాన్ని నింపి వారి వృత్తిని నిరాటంకంగా కొనసాగించడానికి ఉపయోగపడుతుందని వారి ప్రాణాలను కాపాడుతుందని ఈ సేఫ్టీ మొక్కు మీద ప్రతి ఒక్క గీత కార్మికునికి అవగాహన కల్పించి ఆ తరువాత నియోజకవర్గానికి మొదట 100 సేఫ్టీమోగులు ఉచితంగా పంపిణీ చేయడం లక్ష్యంగా పొన్నం ప్రభాకర్ గారు సంకల్పించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పి శ్రీనివాస్ రావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జి అనిల్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం, తాళ్లపల్లి సంపత్ గౌడ్ ,%ూ ా% గౌడ్ , పెంటయ్య, గోపా అధ్యక్షులు నరసయ్య , పరకాల మురళి గౌడ్ ,బత్తిని సత్యనారాయణ గౌడ్ , జక్కుల మల్లేశం, గౌడ శంఖారావం సంపాదకులు అమర్ గాని శ్రీనివాస్ గౌడ్ , గౌడ సంఘ నాయకులు దూలం అంజయ్య గౌడ్, కలర్ సత్తన్న, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాచర్ల అంజయ్య , కొత్తపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం సుగుణాకర్ గౌడ్, కరీంనగర్ గౌడ యువజన సంఘం అధ్యక్షుడు ఆశిష్ గౌడ్ పురుషోత్తం, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు గొడిశాల రమేష్ గౌడ్, రవీందర్ గౌడ్ వివిధ గౌడ సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు హుజురాబాద్ లోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల సర్వాయి పాపన్న విగ్రహం వద్ద సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. రజా కార్లన్ని ఎదిరించి పోరాడిన సర్వాయి పాపన్న ఘన చరిత్రను నేటి తరానికి తెలియజేయాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం హుజురాబాద్ మండల అధ్యక్షుడు కందాల రాజ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమండ్ల సదానందం గౌడ్, జిల్లా మీడియా అధికార ప్రతినిధి మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాటూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి రాజమౌళి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర సమ్మయ్య గౌడ్, (చింతల) సారయ్య గౌడ్, కుర్ర సంపత్ గౌడ్, మండ శ్రీనివాస్ గౌడ్, వీరగోని తిరుపతి గౌడ్, పంజాల తిరుపతి గౌడ్, శ్రీపతి కుమార్ గౌడ్, మహేందర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, మండ వినయ్ గౌడ్, బొంగోని రమేష్ గౌడ్, గొడిశాల రాజయ్యగౌడ్, పల్లె వీరయ్య గౌడ్, అనపురం తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగుల సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

**సూర్య కొత్తపల్లి**



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఒక గౌడ కులానికే కాకుండా బహుజనుల ఆస్తి అని అన్నారు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధ నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం, మరియు సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు గంగుల 40 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని సహాయ సహ కారాలు అందిస్తానని హామి ఇచ్చారు. చాకలి ఐలమ్మ... దొడ్డి కొంరమయ్య సర్వాయి పాపన్నల చరిత్రను వెలుగులోకి తెచ్చిన ఘనత బిఆర్ఎస్ దేనన్నారు ఎమ్మెల్యే గంగుల. వారి చరిత్రను బాహ్య ప్రపంచానికి తెలిపేందుకు కార్య క్రమాలు చేపట్టామన్నారు. సర్వాయి పాపన్న వీర పురుషుడని... ఆయన పుట్టిన తెలంగాణ గడ్డ పై నేను పుట్టడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎలాంటి టెక్నాలజీ లేని ఆ కాలంలోనే... బహుజనులతో 12 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. గోల్కొండ ఖిల్లా ను ఏలిన బహుజన బిడ్డ సర్వాయి పాపన్న అని అన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు

**సూర్య కరీంనగర్ టౌన్**



బడుగు బలహీన వర్గాల నాయకుడు, తెలంగాణ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ఎస్ ఆర్ ఆర్ కాన్వెంట్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామంలో గల ఎస్. ఆర్. ఆర్ కాన్వెంట్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ రక్షాబంధన్ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తధనంతరం స్వీట్ల పంపిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే సర్వాయి పాపన్న గౌడ్ గ్రామానికి మంచి గుర్తింపు

### - పర్యాటక కేంద్రంగా సర్వాయిపేట -రూ.4.70 కోట్లు మంజూరు చేసిన టూరిజం కార్పొరేషన్

### -కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సర్వాయిపేట్ కోట అభివృద్ధితోపాటు సర్వాయిపేట్ నుండి కిలాష్ పూర్ కోట వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉన్న ప్రాంతాలు పర్యాటక కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దడం వల్ల ప్రపంచంలోనే సర్వాయిపేటకు మంచి గుర్తింపు వస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్వాయి పాపన్న స్వగ్రామం సర్వాయిపేట తో పాటు అక్కడి గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ 4.70 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం హర్షనీయమని తెలిపారు. పాపన్న గౌడ్ జయంతి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ ప్రకటన చేయడం ముదావహమన్నారు. పాపన్న వర్ధంతి, జయంతి వేడుకలను ప్రభుత్వాలు నామమాత్రంగా జరుపుతూ వచ్చాయే తప్ప చిత్తశుద్ధిని కనబరిచలేకపో యాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించడమే కాకుండా ఆయన పోరాట పటిమను, పరాక్రమాన్ని గుర్తించిందన్నారు. అదేవిధంగా సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, పర్యటకంగా అభివృద్ధి చేస్తే నా జీవిత చరిత్ర దేశ విదేశాలకు తెలుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న వీర గాథను భావితరాలకు అందించాలనే సంకల్పంతో సర్వాయిపేట ను అక్కడి గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం సర్కారు చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ లకు వెలిచాల రాజేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రైనీ డాక్టర్ మృతి కి మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న మహిళలు

**సూర్య తిమ్మాపూర్**



కలకత్తా లో ట్రైనీ డాక్టర్ పై హత్యాచారానికి పాల్పడ్డటువంటి రేపిస్టు లకు ఉరిశిక్షలు పడేలా చర్యలు తీసుకో వాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి సంబందించిన మహిళా సంఘం సభ్యులు డిమాండ్ చేసారు. కలకత్తా లో జరిగిన హత్యాచారం పై స్పంది ంచిన మహిళలు ఆదివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఆడపిల్లలను బతకానిద్దాం కాపాడుకుందాం ఆడపిల్ల లేని సమాజం అమ్మలేని అనాద వంటిదని ప్లకార్డులు చేతబట్టుకొని సుమారు 50 మందికి పైగా మహిళలు, ర్యాలీ తీసారు..విద్యార్థిని సంగుపట్ల ప్రవల్లిక మాట్లాడుతూ ఆడపిల్లలపై, మహిళపై ఎక్కడ అఘాయిత్యాలు జరిగినా సభ్య సమాజం స్పందించాలని డిమాండ్ చేసారు.నిందితులకు శిక్షలు పడేవరకు పార్టీలకు సంబంధం లేకుండా పోరాడాలని రాజకీయ నాయకులను కోరారు.వివో సంఘాల అధ్యక్షులు వేములవాడ పుష్ప,ఆవుల అనిత, చెవుల మనెమ్మ, గాండ్ల మంజుల, ఆసిరి ప్రేమలత,గోనెల అనిత పాల్గొన్నారు.వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎడ్ల భూంరెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి, దావు సంపత్ రెడ్డి, గుజ్జుల ప్రణీత్ రెడ్డి,గుండి భూమయ్య, పండుగ రాజయ్య తదితరులు ర్యాలీ లో పాల్గొని మద్దతు ప్రకటించారు.

## అపూర్వం... అపురూపం...

**సూర్య, హుజురాబాద్**

పాతిక సంవత్సరాల క్రితం తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ అపూర్వమైన అపురూపమైన సంఘటనలను అనిర్వచనీయమైన అనుభూతితో నెమరు వేసుకున్నారు పూర్వ విద్యార్థులు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల 1999 - 2001 బైపిసీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు తమకు బోధించిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. వారి మార్గదర్శకంలో నడవడం వల్లనే ఇప్పుడు ఈ ఉన్నత స్థితిలో ఉండగలిగామని వివరించారు. తాము ఇప్పటికీ ఆనాటి జ్ఞాపకాలను మరిచిపోలేదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు సమ్మయ్య, ప్రభాకర్ రావు, మొండయ్య, శ్యామ్ సుందర్ రెడ్డి, రమణా రెడ్డి, వెంకట చారి, మండల సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, లత, కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన వేణు మాధవ్, డైరెక్టర్ చెల్మల్ల రాజేశ్వర్ రెడ్డి, జగన్, విద్యార్థులు కాసర్ల అనిల్, కొలిపాక సంజయ్, బొరగాల ప్రవీణ్, శ్రీకాంత్, సత్యం, ఉమాకర్, ఏనూరి రాజు, దోమల శ్రీశైలం, రమ్య, స్వప్న, భార్గవి, దేవేంద్ర, మంగ, స్వాతి, కవిత తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపైనే ఇష్టారాజ్యంగా వ్యాపారాలు – ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం

## -చోద్యం చూస్తున్న అధికారులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో బస్సులు ప్రయాణ ప్రాంగణంలోకి ప్రవేశించే ద్వారం ప్రక్కన పలువురు వ్యాపారులు రోడ్లపైనే టెంట్లు, స్టాండ్లు ఏర్పాటు చేసుకొని ఇష్టా రాజ్యంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహన చోదకులు ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. సోమవారం రాఖీ పౌర్ణమి ఉండడంతో కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలు వచ్చిపోయే ప్రయాణికులతో క్రిక్కిరిసిపోయి ఉంటున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులను బస్టాండ్ లో చేరవేయడం, ఇతర ప్రాంతాల నుండి వచ్చేవారిని పికప్ చేసుకోవడం, ద్విచక్ర వాహనాలు, ఆటోలతో బస్టాండ్ ప్రాంతం రెండు రోజులపాటు విపరీతమైన రద్దీ కొనసాగుతుంది. అయితే ఇంత రద్దీ కొనసాగుతుండగా ఈ ప్రాంతంలో దుకాణాల యజమానులు తమ దుకాణాల ఎదుట రోడ్డును ఆక్రమించుకొని రాఖీల విక్రయం వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వాటిని కొనుగోలు చేయడానికి వచ్చే కస్టమర్లు రోడ్డుపైనే తమ వాహనాలు నిలిపే పరిస్థితి నెలకొందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో నిత్యం పెట్రోలింగ్ చేసి నిబంధనలు పాటించని వాహన చోదకులకు జరిమానాలు విధించే ట్రాఫిక్ పోలీసులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాఖీ పండుగ నేపథ్యంలో పట్టణంలోని ఆయా ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద తాత్కాలిక వ్యాపారాలు వెలియడం పరిపాటి కాగా వారు పూర్తిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు పాటిస్తారు. అయితే కొత్త బస్టాండ్ వద్ద మాత్రం ట్రాఫిక్ అంతరాయానికి మాకు సంబంధం లేదు, మేము ఇలాగే వ్యాపారాలు చేస్తాం, బస్టాండ్ ప్రాంతం ఇలాగే ఉంటుందని ధీమాతో కొందరు తమ వ్యాపారాలు కొనసాగిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రత్యేక పండుగ రోజుల్లోనే కాకుండా మామూలు రోజుల్లో కూడా తమ దుకాణాల బయట రోడ్డును ఆక్రమించుకొని వస్తువులు ప్రదర్శిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంటారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఓ జనరల్ స్టోర్ నిర్వహించే వ్యాపారి అయితే తాను దయతలిచి వదిలిపెట్టిన స్థలంలోనే రోడ్డు నిర్మించినట్టు వ్యవహరిస్తాడని, ఎవరైనా ఇదేమని ప్రశ్నిస్తే ట్రాఫిక్ పోలీసులను "మేనేజ్" చేయడం పెద్ద పనేమీ కాదు అని అవహేళనగా మాట్లాడుతాడని ఇక్కడ ప్రచారం జరుగుతుంది. ఈ విషయమై జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐని ఫోన్లో వివరణ కోరే ప్రయత్నం చేయగా ఆయన స్పందించకపోవడం కోసమేరుపు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త బస్టాండ్ ప్రాంతంలో రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

**సూర్య గొల్లపల్లి**




జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. జయంతి వేడుకలలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగాన్ని గుర్తు చేసి వారి ఆశయాలను నెరవేర్చడానికి బహుజనులు అందరూ ఏకమై ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమా సంతోష్, చిల్వకోడూర్ గౌడ సంఘం అధ్యక్షులు దాసరి గంగన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్, మాజీ సర్పంచులు దాసరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కందుకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండి బుజ్జన్న, మైనారిటీ సెల్ అధ్యక్షులు యం.డి మజ్జు, విండో డైరక్టర్లు కొమురయ్య, నాగయ్య, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతి రెడ్డి, పురంశెట్టి వెంకటేష్, లంబ లక్ష్మణ్, ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, కాసరాపు ప్రవీణ్ గౌడ్, ఆకుల సుమన్ గౌడ్, తదగొండ విజయ్ కుమార్, చెవులమద్ది గంగాధర్, నాలువాల రమేష్, నేరెళ్ళ మహేష్, ఆవుల ప్రవీణ్ యాదవ్, కొండ మారుతి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి యోగా పోటీలలో కోరుట్ల గురుకుల విద్యార్థుల ప్రతిభ

**సూర్య -కోరుట్ల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్య సౌజన్యంతో శుక్రవారంజిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా లో వివిధ మండలాలు, గ్రామాల నుంచి 100 మంది యోగా శిక్షణ విద్యార్థులు పాల్గొనగా అందులో భాగంగా కోరుట్ల టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ కోరుట్ల లింగమ్మ గార్డెన్ గురుకుల పాఠశాల (బాయ్స్) 12 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగ శిక్షణకి ఎంపికయ్యారు. అద్భుతమైన యోగా ప్రదర్శన చేసి, జడ్జిల మన్ననలు పొందారు. ఇందులో నాలుగురికి గోల్డ్ మెడల్ మరో నలుగురికి సిల్వర్ మెడల్ మరో నలుగురికి బ్రాంచ్ మెడల్ లు సాధించారు.మిగతా వారికి మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండి బాబు వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ ,మానస,పీడీ ,పిటి లు జగన్ ,అజయ్ పాల్గొన్నారు.

# మేరు సంఘ సభ్యులకు ఉచిత గుండె వైద్య శిభిరం

**సూర్య జగిత్యాల**



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, జగిత్యాల మేరు సేవా సంఘం సంయుక్తాధ్వర్యంలో ఆదివారం జగిత్యాల ద్వారకానగర్‌లోని మేరు సేవా సంఘం భవనంలో మేరుసంఘ సభ్యులకు ఉచిత గుండె వైద్య శిభిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిభిరంలో 120 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేశారు. ఆసుపత్రి గుండె వైద్యులు డాక్టర్ పి. అనీష్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు అందించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ సామాజిక బాద్యతగా మెడికవర్ యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యాన్ని చేరువ చేస్తుందన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి సెలవులతో సంబంధం లేకుండా రాత్రిపగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షులు మల్లేశం, ఉపాధ్యక్షుల నారాయణ, సలహదారు రాధా కిషన్, కార్యదర్శి గణేష్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ, సిబ్బంది పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా వద్ద ఆదివారం స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా వారికి భారత్ సురక్ష సమితి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాటంతో ఆంగ్లే యులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చరిత్రలో దేశం కోసం తన ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాడిన వాళ్లలో సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యులు అని గర్వంగా చెప్పుకోవచ్చున్నా రు. మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ వారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, లక్ష్మ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, మాడిషెట్టి మల్లేశం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,గంద్ర ప్రవీణ్ రావు, గదసు భూమయ్య, కొత్తకొండ బాలయ్య, రామచంద్రం, రాజేశ్వర్ రావు, పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని కల్లూరు రోడ్ లో బహుజన పోరాట యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ కుల నాయకులు అన్నం అనిల్ గౌడ్, ఆదిపెల్లి మహేష్ గౌడ్,పోతుగంటి శ్రీనివాస్ గౌడ్,తిరుమల గంగాధర్ గౌడ్, బలిజ రాజారెడ్డి,రాజేందర్ గౌడ్,మద్దుల గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

## -టీఉద్యోగుల జేఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్

**సూర్య జగిత్యాల**



రాష్ట్రంలోని ఉద్యోగుల, ఉపా ధ్యాయుల, కార్మికుల, పెన్షనర్ల సమ స్యల పరిష్కారానికి రాజీలేని పోరా టం చేస్తామని టీ ఉద్యోగుల జేఏసి రాష్ట్ర చైర్మన్,టీ ఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా టీఎన్జీఓల సంఘ భవన్ ఆవరణలో మొదటిసారిగా జగిత్యాల జిల్లా కేంద్రంకు వచ్చిన జగదీశ్వర్ ను టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా కార్యాచరణ రూపకల్పన కు 15 మందితో రాష్ట్ర స్థాయిలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల స్నేహపూర్వక సర్కారు అని చెప్పి చివరకు సంఘాలను నిర్వీర్యం చేయాలని చూసిందని, ఒకటో తేదీన వేతనాలు కూడా ఇవ్వలేదన్నారు. కొత్త ప్రభుత్వం ఒకటో తేదీన ఉద్యోగులకు వేతనాలు,ె ఎన్షనర్లకు పెన్షన్లు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపి లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను తిరిగి తెలంగాణకు తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పెండింగ్ డి.ఏ.లు, పీఆర్సీ అమలు, నగదు రహిత వైద్య సేవలు, 317 జీవో, సి.పి.ఎస్.రద్దు, ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనల అమ లు,పెన్షనర్లకు డైరెక్టరేట్ ఏర్పాటు వంటి 36 సమస్యల పరిష్కారానికి పోరా డుతామన్నారు.త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి మాట్లాడుతామని పేర్కొన్నారు. టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి, కోశాధికారి షాహిద్ బాబు, సహ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, టీపెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, టి.జీ.ఓ. నామకులు కందుకూరి రవి బాబు, అరిగె అశోక్, నాల్గవ తరగతి జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు వొడ్నాల రాజశేఖర్, బైరం హరికిరణ్, కార్మిక, పెన్షనర్ల నాయకులు వెల్ముల ప్రకాష్ రావు,గౌరిశెట్టి విశ్వనాథం, బొల్లం విజయ్, టిఎన్.జీ.ఓ నాయకులు రవిచంద్ర, రవిందర్, మమత, రాజేశం, సుగుణాకర్, మధుకర్, మహమూద్, భువనేశ్వర్, కుమార స్వామి, ప్రమోద్, ప్రసాద్, సురేందర్, సోహెల్, ముజాహిద్ ఖాన్, పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య- కోరుట్ల**

కోరుట్లమోడల్ స్కూల్ కు సంబంధించిన గర్ల్స్ హాస్టల్లో ఏఎన్ఎం, వంట సిబ్బంది పోస్టుల భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించ నున్నట్లు మండల విద్యాధికారి గంగుల నరేష0 తెలిపారు. ఏఎన్ఎం పోస్టు 1, హెడ్ కుక్ 1,అసిస్టెంట్ కుక్ 1 , నైట్ వాచ్మెన్ 1.అనుభవం కలిగిన మహిళ అభ్యర్థులు ఈనెల 19 నుండి 23వ వరకు కేజీబీవీ కల్లూరు కోరుట్లలో దరఖాస్తులు సమర్పించా అన్నారు. ఏఎన్ఎం పోస్టుకు అర్హతలు ఇంటర్, ఎంపీహెచ్డబ్ల్యూ ఏఎన్ఎం ట్రైనింగ్ ,ఆర్ జి ఎన్ ఎమ్ ట్రైనింగ్, హెడ్ కుక్ పదవ తరగతి ఉండాలని, అసిస్టెంట్ కుక్ ఏడవ తరగతి వరకు నైట్ వాచ్మెన్ ఏడవ తరగతి చదివి ఉండాలని. అర్హులైన మహిళలు బయోడేటా ఫారం తో పాటు ఎస్ఎస్సి మెమో, ఏడో తరగతి మేమో సంబంధిత సర్టిఫికెట్లు తీసుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని. మరిన్ని వివరాలకు కే. సుమలత సెల్ 7780775410 నంబర్ను సంప్రదించాలన్నారు.

# ప్రభుత్వాలు మారిన కాంట్రాక్టు కార్మికుల బ్రతుకులు మారటం లేదు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వాలు ఎన్ని మారిన కాంట్రాక్టు కార్మికుల బ్రతుకులు మారటం లేదని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. ఆర్జీ-3 డివిజన్ లో వివిధ విభాగాలలో పనిచేసే కార్మికులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానకార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కాంట్రాక్టు వ్యవస్థ ప్రారంభం నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, టీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలిస్తున్నప్పటికీ సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు నేటికీ కనీస వేతనాలు చట్టబద్ధమైన హక్కులు అమలు కానీ పరిస్థితి కొనసాగుతుందని, ఈ పరిశ్రమ కోట్లాది రూపాల లాభాలతో ఉన్నప్పటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు కోట్లాది రూపాయలు పన్నుల రూపేనా చెల్లిస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనాలతో శ్రమదోపిడికి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని,



ఎన్నికలు వచ్చేటప్పుడు ప్రచారంలో ఒక ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని చెప్పి చివరకు నిండు సభలో కార్మికులే లేరని మాట్లాడటం జరిగిందన్నారు. నేటి ప్రభుత్వం కోలిండియా వేతనాలు అమలు చేయిస్తామని మాటలకే పరిమితమై నేటికి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణితో ఐదు దపాల సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పటికీ అసెంబ్లీలో కాంట్రాక్టు కార్మికుల గురించి మాట్లాడినప్పటికీ వీరికి నేటికీ కూడా చట్టబద్ధ హక్కులు, లీవులు, పండుగ మాస్టర్లు సర్వీస్-పే, ఉచిత వైద్యం, ఇన్సూరెన్స్, ప్రమాదంలో చనిపోతే నష్టపరిహారం ఉద్యోగ భద్రత ఇది బొగ్గు పరిశ్రమ అయి ఉండి కోలిండియా వేతనాలు అమలు కాక రోడ్ అండ్ బిల్డింగ్ మాత్రం అమలు చేస్తూ సీఎంపిఎఫ్ కటింగ్ పేరిట కార్మికులకు సరియైన లెక్కలు నేటికీ చూపడం లేదని అన్నారు. అదే విధంగా కార్మికుడికి ఏమైనా ఆరోగ్య ఇబ్బందులు ఉండి డ్యూటీ కి రాకపోతే పెనాల్టీ ల పేరిట చేసిన వేతనం నుంచి రికవరీ చేయడం లాంటి దుర్మార్గమైన చట్టాలను అమలు చేస్తున్న సింగరేణిపై పలుదపాలుగా ఉద్యమాలు సమ్మెలు చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఈ కార్మికుల విషయాలను పట్టించుకోని వారికి రావలసిన చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాలు అమలు చేయకపోతే మరో మారు సింగరేణిలో పోరాటం చేయాల్సి వస్తుందని సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.రాజనర్సు, జి.నర్సయ్య, పి.రమేష్, పి.మొండయ్య, రాజ మొగిలి, ఎస్.శ్రీనివాస్, ఈ.సుధాకర్, సిహెచ్.శ్రీనివాస్,రమేష్, రాజయ్య, పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శం

**-ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి ఆదర్శమని మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. రాబోయే మాసం రబీవుల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్క రించు కొని ఆదివారం పట్టణంలోని ఎస్బీ, క్రిస్టల్ గెస్ట్ హౌస్ లో.. సఫాబైతుల్ మాల్ పెద్దపల్లి జిల్లాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మౌలాన లయీఖుల్లా, మౌలాన ఇంతియాజ్ ఖాన్ అసాధిల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 200మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ సఫా బైతుల్ మాల్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రతిఏటా మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను రాబోయే తరాలకు, యువతకు తెలపాల్సిన బాధ్యతను విద్యార్థుల మేదస్సు పెంచేందుకు సీరతున్నబి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయ మని మౌలాన ఇంతియాజ్ ఖాన్ అసాధిని అభినందించారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉందన్నారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులకు త్వరలో బహుమతులు ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాన జమీల్, మౌలాన అబ్దుల్ హన్నాన్, ముఫ్తి షఫీక్, మౌలాన ఇర్ఫాన్, మౌలాన తౌసీఫ్, హఫీజ్ అంజద్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ గారు, ఖాజా ఎం.డి, తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన టిబిజికెఎస్ నాయకుడు వేగోళపు మల్లయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ఇటీవల వేగోళపు మల్లయ్య కాలికి శస్త్ర చికిత్స జరిగింది. ఆయన ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అడిగి తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కార్పొరేటర్ ఇంజపురి పులేందర్

**-కళాభవన్ నిర్మాణానికి రూ.4 కోట్లు కేటాయింపు పై సానుకుల స్పందన**

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ స్థానిక శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో కలిశారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులు తీసుకువచ్చేందుకు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం కార్పొరేషన్‌లో రూ.100 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనుల్లో తమ డివిజన్‌లో నిర్మించ తలపెట్టిన కళాభవన్ నిర్మాణానికి రూ.4 కోట్లు కేటాయించి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి కళాభవన్ నిర్మాణానికి సహకరించడమే కాకుండా అభివృద్ధి పనులకు కూడా సహకరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు పులేందర్ తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య కమాన్‌పూర్**



సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను కమాన్ పూర్ మండల కేంద్రంలో అంగడి బజా రులో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న మొక్కుదెబ్బ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వా యి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు నగునూరి నర్సయ్య గౌడ్,డివిజన్ ఆధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల నర్సాగౌడ్, వివిధ సంఘాల, రాజకీయ నాయకులు బోనాల వెంకటస్వామి, పిల్లి చంద్రశేఖర్, గడప కృష్ణమూర్తి,మచ్చగిరి రాము, గాండ్ల మోహన్,కుక్క చంద్రమౌళి, రఫీక్, మల్యాల తిరుపతి, రంగు శ్రీనివాస్ గౌడ్, గర్రెపల్లి వెంకన్న, అనవేన లక్ష్మీరాజం, కోలేటి శివ, చింతపండు మధు, మల్యాల సతీష్ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, మల్యాల నరేష్ గౌడ్, పంజా సాయిరామ్ గౌడ్, దాసరి రామస్వామీ, ఇనగంటి పాపారావు, బోనాల సత్యం, కమ్మగోని అనిల్ గౌడ్, నీల రాజయ్య, మడ్డి శ్రీనివాస్, గోడిసేల స్వామి, కాడిపెల్లి సుమన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదివారహ స్వామికి 108 కళాశాలతో అభిషేకం

**-ముగిసిన జయంతి ఉత్సవాలు**

**సూర్య కమాన్‌పూర్**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహా స్వామి ఆలయంలో జరుగుతున్న జయంతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు స్వామివారికి 108 కలశాలతో. అభిషేకం చేశారు. గత మూడు రోజులుగా స్వామి వారి వద్ద భక్తులతో కిటకిటలాడింది.స్వామివారికి భక్తుల సహకారంతో కవచాలను ఏర్పాటు చేశారు.స్వామి వారి వద్ద ఉదయం సుప్రభాతం నిత్య తిరువారాధన సేవా కాలం అలాగే నిత్యభిషేకం గోపూజ వరాహ స్వామి జయంతి పురస్కరించుకొని అష్టోత్తర శతఘటభిషేక మహోత్సవం 108 కళాశాలతో అభిషేకం గావించారు. అలాగే ఆదివారం స్వామి వారికి భక్తులచే సమర్పించబడిన రజత కవచధారణ మహా ప్రసాద గావించారు. పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టి తో ముగిసింది. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మాదాసు రవీందర్ గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే భక్తులు భార్య ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాతో పాటు దూర ప్రాంతాల నుండి భక్తులు హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. అలాగే ఆలయ నిర్వహణ అధికారి కొసనకాంతరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రధాన ఆచార్యులు కలకుంట్ల వరప్రసాదాచార్యులు రామాంజనేయ చార్యులు శ్రీనివాసచార్యులు మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హోమగుండం నిర్వహించి పూర్ణాహుతి కావించారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు పెద్దపల్లిజిల్లా కలెక్టర్ సముదాయ మందిరంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న చిత్ర పాఠానికి పూల మాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీతో పాటు పెద్దపల్లి జిల్లా గౌడ ఆఫిసియల్స్ ప్రొఫైసినల్స్ అసోసియేషన్( గోపా) జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్‌తో పాటు జిల్లా కు చెందిన గౌడ సంఘాల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## బీసీ సదస్సును విజయవంతం చేయండి

**-మాజీ ఎంపీపీ నూనేటి సంపత్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఈనెల 20న పెద్దపల్లి లో జరిగే బీసీ సదస్సుకు మండలంలోని బీసీ కులస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజ యవంతం చేయాలని కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ పిలుపునిచ్చారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో చట్టసభల్లో బీసీ కులగణను చేయాలని పెద్దపల్లిలో ఈనెల 20న తలపెట్టిన బీసీ సదస్సు విజయవంతం చేయాలని మండల కేంద్రంలో బీసీ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ ఓట్లతో తెలంగాణ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి, బీసీ కులగణన చేసిన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల కోసం పెద్దపల్లి లోని ఎంబీ గార్డెన్లో జరిగే సమావేశానికి మండలంలోని అన్ని బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, జేఎస్టీయూ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్, నాయకులు కొట్టె రవీందర్, జెట్టి దేవేందర్, నిదానపురం దేవయ్య, మేడుదుల రాజ్ కుమార్, నూనేటి కుమార్, ఒడ్నాల శ్రీనివాస్, మర్రి మహేందర్, మాదాసి శంకర్, మేర్గవేన కుమార్, అల్లంల రవి, కొలగాని కిరణ్, సతీశ్, కూకట్ల నవీన్, ఆశాడపు సారయ్య, ఉమ్మల్ల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ ఇంతేనా....?

## - ఆగిపోయిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**సూర్య, బాల్కొండ**

**ఎండననక, వాననకా రోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారుల ఆశలు అడియాశలుగానే మిగిలాయి. భీమ్‌గల్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం మొదలు కావడంతో ఆశలు చిగురించినా పనులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో, ఇరుకైన రోడ్లు, వాటిపై కూరగాయల అమ్మకాలతో రైతులు, వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.**

**తహసీల్దార్ కార్యాలయం తరలించి,మార్కెట్ నిర్మాణం**

కొన్నాళ్ళుగా ఇక్కడ అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉన్న తహసీల్దార్ కార్యాలయం తరలించి ,సమీకృత మార్కెట్ కోసం సుమారు రెండు ఎక్కారాల 11 గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించి నిర్మాణం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండేళ్ళ క్రితం భీమ్‌గల్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి 3 కోట్ల రూపాయిలు మంజూరయ్యాయి.(తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి కోటి రూపాయిలు,ప్రత్యేక నిధుల నుండి రెండు కోట్ల రూపాయిలు). ఒకే చోట కూరగాయలు, మాంసం విక్రయించేందుకు అన్ని వసతులతో కూడిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ,ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి డిసెంబర్ 07,2021 సంవత్సరంలోనే శంకుస్థాపన చేశారు . అయితే పనులు నత్తనడకన సాగడం, అనంతరం ప్రభుత్వం మారడం, అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడడంలేదు. నాయకుల నిర్లక్ష్యం ఫలితంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ముందుకు సాగడం లేదు

**రోడ్డుకిరువైపులా విక్రయాలు**

భీమ్‌గల్ పట్టణంలో కూరగాయల అమ్మకాలతో పాటు చికెన్, మటన్ సెంటర్ల నిర్వహణ రోడ్డుకిరువైపులా విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య సైతం తలెత్తుతోంది. రోడ్లపైనే మాంసం విక్రయాలతో దోమలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే అవకాశం



ఉంది. ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించి అసంపూర్తి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పూర్తి చేయించి వ్యాపారులు, రైతులకు అందుబాటులోకి తెస్తే ప్రయోజనం కలుగు తుందనే అభిప్రాయాలు వెలువ డుతున్నాయి.

**త్వరగా పూర్తి చేయాలి**



పట్టణం విస్తరిస్తోంది. ప్రజలు కూరగాయలు, పండ్లు, మాంసం,నిత్యావసర సరుకులు వేర్వేరు చోట కొనుగోలు చేస్తూ ఇబ్బందులు గురవు తున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

**శెవ్వ అశోక్, సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు భీమ్‌గల్**

## శుభకార్యాలకు హాజరైన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇల్లంతకుంట మాజీ జడ్పీటీసి సిద్ధం వేణు గారి మరదలు లావణ్య వివాహం కరీంనగర్ లో జరుగగా వివాహ వేడుకకు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గంగాధర మాజీ ఎంపీపీ శ్రీరామ్ మధు -శ్వేత కూతురి శుభకార్యంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,ఆయన సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వీర్ల వేంకటేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్ రావు, జక్కుల నాగరాజు యాదవ్, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ శుభకార్యాలకు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. హుజురాబాద్ పట్టణంలోని ఎంఆర్ కన్వెన్షన్ లో మోరె సారయ్య ల కుమారుడి వివాహం, మధువని గార్డెన్ లో వక్కల చంద్రమౌళి కుమారుడి వివాహ శుభకార్యాలకు కౌశిక్ రెడ్డి తో పాటు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గందే శ్రీనివాస్, కల్లేపల్లి రోషేందర్, కొంద్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల పై దాడులకు నిరసనగా శాంతి ర్యాలీ

**సూర్య, హుజురాబాద్:**

బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను, కోల్ కత్తాలో డాక్టర్ పై అత్యాచారాన్ని నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలో శాంతి ర్యాలీ జరిగింది. అనంతరం హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పాస్టర్ నవీన్ మాట్లాడుతూ బంగ్లా దేశంలోని హిందువులపై జరుగుతున్న దాడులు జరగడం దారుణమని అన్నారు. ఇంతే కాకుండా అక్కడ దేవాలయాలను ధ్వంసం చేయడం సరికాదన్నారు. కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం జరగడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగరం శాతావాహన ఆధ్వర్యంలో లయన్స్ రీక్వేస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



లయన్స్ క్లబ్ వారి అధ్యర్యంలో ఘనంగా టీచర్స్ రిక్వెస్ట్ ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైనదని మరియు ఉజ్వల భవిష్యత్తుకు పునాధి అని లయన్ హెచ్. రాజిరెడ్డి, మల్లిపుల్ కౌన్సిల్ ఛైర్మ న్, లయన్. ఎన్. వేంకటేశ్వరరావు, జిల్లా గవర్నర్, లయన్ ఎస్. కోదండరాం, మొదటి జిల్లా వైస్ గవర్నర్, లయన్. వి.నరేందర్రెడ్డి, అధినేత, అల్ఫోర్స్ విద్యా సంస్థలు, కార్యక్రమ సమన్వయకర్త లయన్ డా. కెప్టెన్ బి. మధుసూధన్ రెడ్డి, ఇతర ప్రతినిధులతో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటైట్స్ ప్రాంగణంలో వేడుకగా నిర్వహించినటువంటి లయన్స్ రీక్వేస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతీ మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మనగడ ఉపాధ్యాయుల మీద అధారపడి ఉన్నదని మరియు విషయ పరిజ్ఞానం పెంపొందించడంలో చాలా కీలకంగా ఉంటారని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైనదని, దేశాభివృద్ధికి వెన్నుముకని చెప్పారు. వారు లేని సమాజం ఉ హించరానిదని తెలుపుతూ వారి పాత్ర చాలా అభినందనీయమైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు చాలా విషయాలు తెలుస్తాయని ముఖ్యంగా యవ్వన దశ ఎలా నియంత్రించాలి తెలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాధ్యులు లయన్ సురేందర్, లయన్.ఇ. రమేష్, లయన్ సత్యం, లయన్ తిరుపతిరెడ్డి, లయన్ మనోహరచారి, లయన్ సత్యనారాయణ, ట్రైనర్ కె. రేణుక పాల్గోన్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### - హాజరైన వి. ప్రణవ్ బాబు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ కులస్తులు గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి గుడికి పాత గుడి నుండి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బయలుదేరి నూతన గుడిలోకి తీసుకరాగా వాయిద్యాలతో పండితుల మంత్రోచ్చారణల మధ్య పెద్దమ్మ తల్లిని ప్రతిష్టించారు. అనంతరం మహిళలు ఆమెకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## కొత్తపల్లి లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణ కేంద్రంలో శ్రీలక్ష్మి గార్మెంట్లో కార్మిక సోదర, సోదరీ మణులకు, ప్రతీక రక్షాబంధన్ కార్యక్రమం మహిళా సోదరీవ ుణులందరూ ముందస్తు రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పేంటీ రాజమౌళి, చిట్యాల్కారి, శ్రీనివాస్, తుమ్మ మహేష్, రవి, రాము, శ్రీకాంత్, మరియు సోదరిమలు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

**సూర్య, చొప్పదండి**



బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమండ్ల గంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పెరమండ్ల గంగయ్య గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేసి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడుగా ఖ్యాతి గడించారని అన్నారు. బీసీ కులాలను కలుపుకొని ముందుకు సాగుతూ బహుజన రాజ్య స్థాపనకు పాటుపడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొడిగె నందయ్య, బుర్ర మల్లేశం, ఆరెల్లి చంద్రశేఖర్, ముద్దం తిరుపతి, బొడిగె హనుమంతు, బొడిగె రవి, ముద్దం మల్లేశం, మునిగాల చందు, బూరుగు కుమారస్వామి, కోటగిరి తిరుపతి, పూదరి లక్ష్మయ్య, మునగాల సుధాకర్, పెరుమండ్ల వెంకట రాములు, చేపూరి శ్రీనివాస్, భైరవుని కిట్టు, పొన్నం రాజేశం, గుర్రం రమేష్, జాగిరి శ్రీనివాస్, బత్తిని నాగేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు బొడిగే గంగరాజు, శ్రీనివాస్, బొమ్మగాని రంజిత్, మేడి రాకేష్, జాగిరి శ్రావణ్, బూరుగు నరేష్, బొడిగె శ్రావణ్, చంద్రశేఖర్, యుగేందర్, చందు, కోటగిరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సర్వాయి పాపన్న మండల గౌడ సంఘం పిలుపు మేరకు సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలోని సమావేశంలో సర్వాయి పాపన్న మండల గౌడ సంఘం అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో మొగళులు పాలకులు, ప్రజల పై మోపిన కప్పంతో పాటు నిర్భందానికి వ్యతిరేకంగా ఆయన నాయకత్వములో సైన్యాన్ని ఏర్పాటు చేసి, ఆ పాలకులకు వత్తాసు పలికిన పెత్తందారులు, భూస్వాములను గజగజలాడించిన తన సైన్యముతో మొఘళులతో అనేక మందిని విముక్తి చేసిన గెరిల్లా పోరాట యోధుడని కొనియాడారు. ప్రభుత్వం ఆయన ధీరత్వానికి ప్రతీకగా గ్రామగ్రామాన స్థూపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గట్టు మధు, డివిజన్ అధ్యక్షుడు రాజారాం గౌడ్, మాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రాజయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు చేపూరి మొగిళి, మండల ప్రధాన కార్యదర్శి పైడిమళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నల్లగొని రమేష్, మ్యాడగొని మొగిళి, మండల కార్యదర్శి ఎల్లగౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ కు రాఖీ కట్టిన చిన్నారులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో చిన్నారులు ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు వారికి స్వీట్లు తినిపించి చిన్నారులకు ఆప్యాయంగా అక్కున చేర్చుకొని విలువ గల బహుమతులను అందజేశారు. కాగా రాఖీ గురించి తనదైన శైలిలో ప్రణవ్ బాబు చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంజాల సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాపర్తి కొండాల్ గౌడ్, దూలం వేణు, శ్రీనివాస్, చేపూరి రాజు, అరవింద్, నల్ల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహం సెంటర్ పాయింట్‌లో ఏర్పాటు చేయాలి

**సూర్య వేములవాడ**




వేములవాడ పట్టణ కేంద్రంలో దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చర్చ సమావేశాన్ని స్థానిక బాంకెట్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జింక శ్రీధర్, దొబ్బల ప్రవీణ్ కుమార్, కుర్మ అనిల్, గసిగంటి అరుణ్ మల్లరపు ప్రశాంత్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో రాజరాజేశ్వర దేవస్థన సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం, చౌరస్తాలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చోరువుతో అధునాతనంగా సుందరీకరణ పనులకు భూమి పూజ చేయడాన్ని, ఈ నియోజకవర్గాములో ఉన్న టువంటి దళిత బహుజన ప్రజాసంఘాలు, అంబేద్కర్ వాదులు స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ సుందరీకరణ పనులు సంతోషకరమని అన్నా రు. అయితే ఈ సుందరీకరణ పనుల్లో డిజైన్ రూపకల్పనలో అంబేద్కర్ ఒకవైపు గార్డెన్ ఒకవైపు ఉండడం వలన ఇది పూర్తి స్థాయిలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కనుమరుగు చేసే విధంగా ఉందని, ఇది బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించినట్టుగా, కోట్లాది బహుజనుల మనోభావాల దెబ్బతీయడమని అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు రూపకల్ప చేసిన డిజైన్లు మార్పులు చేయాలని అంబేద్కర్ ఒకవైపు గార్డెన్ ఒకవైపు కాకుండా, అంబేద్కర్ కాంస్య విగ్రహన్నీ సెంటర్ పాయింట్‌లో ఏర్పాటుచేసి చుట్టూ గార్డెను సుందరీకరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ సుందరీకరణ పనులలో చేపట్టే ముందు ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి దళిత సంఘా లను, బహుజన సంఘాలను, కుల సంఘాలను, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలను, మేధావులను వివిధ పార్టీల నాయకులను, అంబేద్కర్ వాదలను, అందరినీ కూడా ఒక సమావేశం ఏర్పాటు చేసి అందరి ఏకాభిప్రాయంతోటి ఒక డిజైన్ రూప కల్పన చేయాలని, అటు తర్వాతే సుందరీకరణ పనులు చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో తమకు నచ్చినట్టుగా రూపకల్పన చేస్తూ అంబేద్కర్‌ను అవమానించే విధంగా పనులు చేపడితే మాత్రం, జిల్లావ్యాప్తంగా దళిత సంఘాలు ఉద్యమాలకు పిలుపునిస్తాయని, ఈ ప్రభుత్వం, అలాగే మున్సిపల్ అధికారులు ఈ ఉద్యమాలను ఎదుర్కొనక తప్ప దని హెచ్చరించారు. కొందరు అంబేద్కర్ వాదుల మని చెప్పుకుంటూ అంబేద్కర్ ను ఒక ప్రాంత న్నికి, ఒక వర్గానికి పరిమితం కాదని అన్నారు. దీనిలో భాగంగా అంబేద్కర్ విగ్రహం రక్షణకు రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గంలో ఉన్నటు వంటి అంబేద్కర్ వాదులంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని, దానికోసం త్వరలోనే వేముల వాడ నియోజకవర్గం అంబేద్కర్ యువజన సంఘన్నీ, ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొ న్నారు. దినికి ఈ నియోజకవర్గాలో ఉన్నటువంటి దళిత సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు మేధావులు, యువకులు, ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు, ప్రతి అంబేద్కర్ వాదులు ఈ సమావేశానికి హాజరై నూతన కమిటీని ఎన్నుకునే విషయంలో భాగ స్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా నాయకులు ముత్త మధు, నేదిరి రాజు, అలువాల రాము,సాయి, భారత్, లక్కే సాగర్, శ్రీకాంత్,అజయ్,మహేష్ ప్రశాంత్, నిశాల్,కిరణ్ ,నాగరాజ్,విజయ్, నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రిజర్వేషన్లను పరిరక్షించుకుందాం

**-21న దేశవ్యాప్త భారత్ బందును విజయవంతం చేయండి**

**- మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మాహనాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిట్ల రఘు మాట్లాడుతూ 01-08-2024న సుప్రీంకోర్టు ధర్మసనం ఏడుగురితో కూడిన బెంచ్ 6:1 నిష్పత్తిలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కీ వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ ఆదేశాలు జారీచేసిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ఇచ్చిన అప్రజాస్వామిక రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును నిరసిస్తూ తేదీ 21-8-2024న దేశవ్యాప్త భారత్ బంద్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో వాణిజ్య సంస్థలు దుకాణదారులు స్వచ్ఛందంగా బంద్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దోసల శంకర్ దోసల రామచంద్రం బరిగేల బాబు దోసల శ్రీకాంత్ దాసరి చంద్రం వీర్నపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 22న మాల మహానాడు చలో కలెక్టరేట్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఎస్సీల వర్గీకరణలో పేరుతో ఎస్సీల హక్కుగా ఉన్న రిజర్వేషన్లను రద్దు చేసే బిజెపి కుట్రలకు నిరసనగా ఈనెల 22న చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడుతున్నట్లు మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు రాగుల రాములు తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 22న తలపెట్టిన రాజన్న సిరిసిల్ల జిల్లా చలో కలెక్టరేట్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు రాగుల రాములు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు కించపరిచే విధంగా మాట్లాడారని గుర్తు చేశారు. ప్రజల దెబ్బకు తగినన్ని సీట్లు పార్లమెంటులో రాకపోవడంతో తోక ముడిచిన బిజెపి ప్రభుత్వం కొత్త కోణంలో రిజర్వేషన్ల రద్దు చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. ఎస్సీల హక్కుగా ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయడానికి పూనుకున్నది అన్నారు క్రిమి లేయర్ మూలంగా రిజర్వేషన్లు రద్దు చేయబడతాయని దీనివల్ల విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు కోల్పోతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన మాలల కుల గణన చేపట్టాలని ఆతర్వాతే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, దళిత సంఘాల నాయకులు గుంటి వేణు,మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్,గొట్టే లింబయ్య పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన
## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో ఇటీవల మాజీ సర్పంచ్ వకుల భరణం శ్రీనివాస్‌తో పాటు భార్య అరుణ కుమారుడు మణిదీప్ అనారోగ్య కారణాలతో మరణించగా అలాగే మల్యాల కేంద్రానికిచెందిన బిజెపి నాయకులు గుడేటి గంగారం భార్య మృతి చెందగా వారి కుటుంబాలను ఆదివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ బిజెపి మండల అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ కూడా కుమార్ మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేష్ నులిగొండ సురేష్ మాజీ ఎంపీటీసీలు సంగని రవి కొల్లూరి గంగాధర్ బిజెపి నాయకులు బొట్ల ప్రసాద్ బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ కొక్కెర మల్లేష్ సుల్తాన్ వెంకటేష్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానం చిరస్మరణీయం....

**- తాను మరణిస్తూ ఐదుగురికి పునర్జన్మ... - చనిపోతూ ఐదుగురికి కొత్త జీవితం... నర్మాలలో ఓ యువకుని విషాదాంతం...**

**సూర్య గంభీరావుపేట**

రోడ్డు ప్రమాదం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. తన కొడుకు ఇక బతకడని తెలిసిన ఆ తల్లి తన మాతృత్వాన్ని చాటింది. భౌతికంగా కొడుకు దూరమైన కొడుకు అవయవాలను దానం చేసి మరో ఆరుగురి జీవితాల్లో వెలుగు నింపాలనుకుంది. అనుకున్నదే తడవుగా కొడుకు కళ్లు,గుండె, కాలేయం, ఊపిరితిత్తులు,మూత్ర పిండాలను దానం చేసి తన మా(దా)తృత్వాన్ని చాటింది. వివరాల్లోకి వెళితే.... గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన దానబోయిన నర్సింలు-దేవలక్ష్మి దంపతులకు నరేష్, నవిత ఇద్దరు సంతానం కలిగారు. తండ్రి రెండు సంవత్సరాలక్రితం అనారోగ్యం తో మరణించాడు. కుటుంబ భారం మృతుడు నరేష్ (27)మీద పడటంతో తల్లిని చెల్లిని వదిలి బతుకు దెరువు కోసం గల్ఫ్ బాట పట్టాడు. చెల్లికి పెళ్లి చేసి తను పెళ్లిచేసుకుంటానని గల్ఫ్ నుండి 5నెలల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడు. ఇటీవలే తన మేనమామ లింగన్నపేటలో మరణించడంతో అక్కడి కార్యక్రమనికి వెళ్లి చెల్లి ఇంటి దగ్గర ఒక్కరే ఉంటదని వస్తుండగా గత మంగళవారం సాయంత్రం గంభీరావుపేట శివారులో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు డికొనడంతో తలకు బలమైన గాయాలు కాగా వెంటనే



108అంబులెన్సు లో ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రయివేటు ఆసుపత్రి తరలించి చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి కి తరలించారు. ఆరు రోజులుగా మృత్యువుతో పోరాడి నరేష్ శనివారం 18న బ్రెయిన్ డెడ్ అయ్యాడు. నరేష్ ఐదు అవయవాలు కళ్ళు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రాపిండాలు జీవన్ దాన్ అవయవమార్పిడి సంస్థ అపోలో ఆసుపత్రి ద్వారా నరేష్ అవయవాలు కుటుంబీకులు దానం చేశారు. ఆదివారం నర్మాలలో నరేష్ అంత్యక్రియలు నిర్వహించారు.

-పుట్టెడు దుఃఖంలోనూ..

పుట్టెడు దుఃఖంలోనూ ఆ కుటుంబం అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చింది. బ్రెయిన్ డెడ్ అవయవ దానం ప్రాధాన్యాన్ని జీవన్ దాన్ అపోలో వైద్య బృందం ఆ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. వారు అంగీకరించి నవీన్ అవయవలను జీవన్ దాన్ సంస్థకు దానం చేశారు. తన కొడుకు మరణించిన ఐదుగురికి పునర్జన్మ కల్పించినందుకు నరేష్ మాతృమూర్తికి పలువురు అభినందనలు తెలిపారు. ఇటు భర్త నర్సింలు కొడుకు నరేష్ ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో పడింది. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వ పరంగా సహాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

# ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి భూమి పూజ**

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో కూడళ్ల అభివృద్ధిలో భాగంగా సుభాష్ నగర్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవితో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో సుభాష్ నగర్కు ఒక ప్రత్యేకత ఉందని, మొదటి నుంచి వేములవాడ పట్టణ అభివృద్ధిలో సుభాష్ నగర్ ప్రాంత ప్రజల పాత్ర ఉంటుందన్నారు. సుభాష్ నగర్ ప్రాంతం



కులాలకు మతాలకు అతీతంగా సోదర భావంతోనే వెల్లి విరిసే చైతన్యవంతమైన యువత మేధావులు, పెద్దలు ఉన్నటువంటి ప్రాంతం అన్నారు. ల స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించి తెల్లా దొరలను పారాదొలటనికి తన విప్లవ పంతాలో దేశంలోని యువకులను మేధావులను స్వాతంత్ర ఉద్యమంలోనికి రావడానికి కృషిన గొప్ప వీరుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. వేములవాడ పట్టణంలోని కూడళ్లకు కొత్త శోభ సంతరించుకునే విధంగా ప్రభుత్వం, మున్సిపల్ పాలకవర్గం ముందుకు పోతుందన్నారు. తద్వారా చూపరులను ఆకట్టుకునే విధంగా పూల మొక్కలు పెంచడంతోపాటు ఆక్సిజన్ విరివిగా లభించేందుకు చెట్లను కూడా పెంచే కార్యక్రూల చేపడుతున్నామన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో చెత్తను నాటి వాటికి టి గాడ్స్ ను ఏర్పాటు చేయాలని, రాజన్న భక్తులకు వేములవాడ పట్టణంలోకి రాగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

# శ్రావణ మాసంలో కొండ దిగిన కోడి ధరలు

**సూర్య ఎండపల్లి**

గత కొన్ని నెలలుగా కొండెక్కి కూర్చున్న చికెన్ ధరలు దిగొచ్చాయి. గత నెలలో కిలో చికెన్ రూ.280 నుంచి రూ.300 వరకు పలికిన సంగతి తెలిసిందే. దీంతో చికెన్ రేట్లు చూసి సామాన్యుడు తినలేక గుటకలు మింగి సరిపెట్టుకున్నాడు. శుభకార్యాలు, పంక్షన్లకు కూడా అత్యవసరం అయితే తప్ప చికెన్ కొనలేని పరిస్థితి. ఇలా ఈ ఏడాది ప్రారంభం నుంచి చికెన్ రేట్లు చుక్కలు చూపిస్తూనే వచ్చాయి. కానీ అనూహ్యంగా ఈ నెల మొదటి వారం నుంచి చికెన్ ధరలు రోజురోజుకు పతన మవుతూ వచ్చాయి. అందు కు కారణం లేకపోలేదు. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ నెలంతా పూజలు, వ్రతాలు ఇతర కార్యక్రమాలతో మహిళలు యమ బిజీగా ఉంటారు. దీంతో మహిళలు మాంసా హారాన్ని



ఇంట్లోకి రానివ్వరు. మగవారు నేరుగా చికెన్ కొని ఇంటికి తీసుకెళ్లలేని పరిస్థితి. ఏదో రెస్టారెంట్‌కి వెళ్లి తినాల్సిందే. దీంతో చికెన్ వినియోగం తగ్గి ధరలు కూడా పడి పోయాయి. మరోవైపు పూజలు, వ్రతాలతో సంబంధం లేని మరి కొందరు మాంసం ప్రియులు ఇదే అదనుగా చికెన్ లాగించేస్తున్నారు. ఆగస్టు 5న కిలో రూ.180 ఉన్న చికెన్ ధర.. ఆగస్టు 11వ తేదీ ఆదివారం నాటికి రూ.150కి పడిపోయింది. ఆగస్టు 17వ తేదీ శనివారం రూ.170 గా ఉంది. ప్రస్తుతం శ్రావణమాసం కావడంతో ఆదివారాలతో సహా అన్ని రోజుల్లో దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయని చికెన్ సెంటర్ యజమానులు తెలిపారు. సాధారణంగా ఆదివారాల్లో గిరాకీ ఎక్కువగా ఉంటుంది. దీంతో మిగతా రోజుల సంగతి ఎలా ఉన్నా.. ఆదివారం రాగానే చికెన్ రేట్లు అమాంతం పైకి ఎగబా కుతాయి. కానీ శ్రావణ మాసం కావడంతో అసలు కొనేవారే కరువయ్యారు. దీనిపై చికెన్ సెంటర్ యజమానులు మాట్లాడు తూ త్వరలోనే మళ్లీ చికెన్ ధరలు పుంజు కుంటాయని చెబుతున్నారు. ప్రస్తుతం శ్రావణమాసం కావడం, ఇతర పూజలు ఉన్నందున చికెన్ ధర రూ.170 కి తగ్గిందని చెబుతున్నారు. గత నెలలో రూ.280 వరకు ఉందని అన్నారు. ఈ నెల లో వివాహాలు, శుభకార్యా లు కూడా ఉన్నందున చికెన్ ధర పెరిగే అవకాశం ఉందని పౌల్ట్రీ యజమానులు తెలిపారు.

# సిరిసిల్లలో నెలకొన్న సంక్షోభం సమసిపోవాలి

**-మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు - సర్దార్ పాపన్న విగ్రహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి**

**- జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని నేత పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం త్వరలోనే సమసి పోవాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా చండియాగానికి ఆదివారం కేటీఆర్ హాజరయ్యారు. కేటీఆర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు అమ్మవారి దర్శనం కల్పించి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా



కేటీఆర్ మాట్లాడుతూ సిరిసిల్ల నేతన్నలకు, మహిళలకు, ప్రజలకు మంచి జరగాలన్న ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న మహాచండియాగంతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. పట్టణంలో నెలకొన్న సంక్షోభం సమసి పోవాలని, త్వరలో మార్కండేయ గుడి పున నిర్మాణం పూర్తి కావాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం మార్కండేయ గుడి నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ వెల్లడించారు. అంతకుముందు ఆయన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ రోడ్ లో ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం కొరకు పోటుపడిన మహానుభావుడు పాపన్న గౌడ్ అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం, తెలంగాణలో ఉన్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడింది సర్దార్ సర్వాయి



పాపన్ననేనన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలన్న సంకల్పంతో గౌడన్నల సంక్షేమం కొరకు తమ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ఎన్నో మంచి పనులు చేసాడని వెల్లడించారు. గౌడన్నల కోసం చెట్లపై పన్నులు తీసివేసి వారి కుల వృత్తిని కాపాడామని, గౌడ కులస్తులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించి వైన్ షాపులు కేటాయించామని గుర్తు చేశారు. సర్వాయి పాపన్న మహనీయుడి విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసి, తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లాకు అతని పేరు పెట్టాలని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం సందర్భంగా వేకువ జాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. రాజన్నకు ఎంతో ప్రీతికరమైన కోడె మొక్కులు, తమ మొక్కుబడి కింద తల నీలాలు సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.



# గౌడ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**

గౌడ సంఘాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని అన్నారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం సర్వాయి పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు. గౌడ సంఘం పెద్దలు కుల సంఘ భవనం, ఎల్లమ్మ తల్లి దేవాలయం వంటి కొన్ని అంశాలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, గౌడ సంఘ నాయకులు సుదవేణి నరస గౌడ్, ఎల్లా గౌడ్, ప్రజా ప్రతినిధులు, గౌడ కుల సంఘ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అడవి కొండ గొర్రె మాంసం పట్టివేత..

**- ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, రిమాండ్ కు తరలింపు**

**- అటవీశాఖ రేంజ్ అధికారి ఆర్ కల్పన**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ శివారు కొండ గొర్రెను చంపిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ షరీఫ్, సయ్యద్ యాకుబ్ లు కొండ గొర్రెను చంపి ఇంటి వద్ద కూర ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు ఇంటిని తనిఖీ చూడగా ఇంట్లో కొండగొర్రె తల కాళ్ళు. మాంసం స్వాధీనం చేసుకొని సిరిసిల్ల అటవీశాఖ రేంజ్ కార్యాలయానికి తరలించారు. మన్య ప్రాణి చట్టం ప్రకారం ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని అటవీ శాఖ రేంజ్ అధికారిని ఆర్ కల్పన తెలిపారు. డిప్యూటీ రేంజ్ అధికారిని ఎస్ అంజలి, అటవీశాఖ బీట్ అధికారి రమేష్ సిబ్బంది ఉన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో ఆదివారం గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. జగిత్యాల పట్టణ ఎస్సై ఇంద్రకరణ్ సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. మృతురాలు పింక్ కలర్ స్వెట్టర్ ధరించి బ్రౌన్ కలర్ సారీ కట్టుకొని ఉన్నది. మహిళ మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురి గదికి తరలించారు. మహిళ ఆచూకీ ఎవరి కైనా తెలిస్తే జగిత్యాల పట్టణ పోలీస్ వారికి సమాచారం తెలుపగలరని లేదా. జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ సెల్: 8712656815 సంప్రదించాలని కోరారు.




# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రం లోని కమీషనరేట్ పోలీసు కార్యాలయం నందు మంగళవారంనాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గురించి ఆయన చేసిన తిరుగుబాటు గురించి చర్చించి, అతని గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ అధికారులతో పాటు, సీపీఓ కు చెందిన మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షాబంధన్ పదానికి మారుపేరుగా నర్సింగాపూర్

**సూర్య వీణవంక**



ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ వేడుకలకు మారుపేరుగా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామం నిలుస్తుంది. వివరాల ప్రకారం.. వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని రక్షాబంధన్ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ప్రత్యేకంగా రక్షాబంధన్ పదానికి మారుపేరుగా నిలిచిన గ్రామంలో ప్రతి ఒక్కరూ అన్నదమ్ములు అక్క చెల్లెలుగా ఉంటూ ఒకరి ఒకరు ఆపదలో ఒకరు తోడు నిండుగా ఉంటూ ప్రతి సంవత్సరం రక్షాబంధన్ వేడుకలు అందరూ ఒకే కుటుంబంలో ఉంటూ ఈ పండుగ సందర్భంలో అక్కా చెల్లెలు.... అన్నదమ్ములకు రాఖీలు కట్టుకుంటారు. కాగా ఈ రాఖీలు ఒకరోజు ముందే ఈ ఊర్లో జరుపుకోవడం విశేషం.

# చెల్లె ఆప్యాయతకు..అన్న అనురాగానికి బంధనం “రాఖీ”

### - నేడు ఇంటింటా పండుగా...రక్ష భంధనం వేడుక

**సూర్య, రాయికల్ 1**

చెల్లె ఆప్యాయతకు..అన్న అనురాగానిక ప్రతీక,తోబుట్టువుకు తోడుగా..అను నిత్యం అన్న అండగా ఉండాలని ఆకాంక్షిస్తూ,సోదర సోదరీ మణులు జరుపుకునే వేడుక,ఇంటింటా జరుపుకునే రక్ష భంధనం వేడుక నేడు.రాఖీ పౌర్ణమి,రక్షాబంధన్,రాఖీగా పిలవబడే ఈ పండుగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా,వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ.మానవ సంబంధాలకు,అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ.ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు.అన్నా చెల్లెళు ళ్ళ,అక్కాతమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ.

దేశవ్యాప్తంగా చాలా ఘనంగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు.ఒకప్పుడు ఉత్తర,పశ్చిమ ప్రాంతాల ప్రజలు మాత్రమే అపూర్వంగా జరుపుకునే ఈ పండుగ,ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రతీ ఒక్కరు జరుపుకుంటున్నారు.సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా,తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది.సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రక్షా బంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండుగను జరుపుకోవటం వెనుక పురాణ గాధలు ఉన్నాయి.

**రాఖీ పండుగ వెనుక ఉన్న చరిత్ర ఇదే...**

పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య చాలా కాలంపాటు యుద్ధం సాగింది. దాదాపు పుష్కర కాలం పాటు సాగిన యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు,అమరావతిలో తలదాచుకున్నాడట.భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి రాక్షసులను ఓడించటానికి తరుణోపాయం ఆలోచిస్తుంది.భర్త దేవేంద్రుడికి యుద్ధం చేయాలనే ఉత్సాహాన్ని కల్పించాలని సంకల్పిస్తుంది.అయితే సరిగ్గా ఆ రోజే శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి,ఇంద్రాణి రక్షను దేవేంద్రుడు చేతికి కడుతుంది.ఇక దేవతలందరూ కూడా ఆ రక్షలను ఇంద్రుడి చేతికి కట్టి యుద్ధానికి పంపిస్తారు. అలా వెళ్ళిన ఇంద్రుడు యుద్ధంలో గెలిచి తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సంపాదిస్తాడు.ఆ విధంగా ప్రారంభమైంది రక్షాబంధనం. అప్పటినుండి ఇప్పటివరకు రాఖీ పండుగ ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగగా మారింది.అలాగే





**ద్రౌపదీ శ్రీకృష్ణుల కథ, లక్ష్మీదేవి బలిచక్రవర్తిల కథ**

దేవదానవుల యుద్ధంతో మొదలైన రాఖీ పండుగ నాటి నుండే ఆచారంగా కొనసాగుతుంది.ఈ కథ మాత్రమే కాదు రక్షాబంధనం గురించి ఇంకా బోలెడన్ని పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. శ్రీకృష్ణుడు శిశుపాలుని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించినప్పుడు కృష్ణుడు చూపుడువేలుకు గాయం అయ్యిందట.అది గమనించిన ద్రౌపతి తన పట్టు చీర కొంగు చూపి కృష్ణుడి చేతికి కట్టు కట్టిందట.అప్పుడు శ్రీకృష్ణుడు ఎల్లవేళలా అండగా ఉంటానని ద్రౌపతికు హామీ ఇచ్చారని చెప్తారు.అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను శ్రీకృష్ణుడు కాపాడారని కూడా ఒక కథ ప్రచారంలో ఉంది.ఇక బలి చక్రవర్తి శ్రీమహా విష్ణువును పాతాళలోకానికి తీసుకువెళ్ళిన సమయంలో, ఆయనను తిరిగి తీసుకు రావటం కోసం లక్ష్మీ దేవి బలిచక్రవర్తికి రాఖీ కట్టి రక్షణ కల్పించాలని కోరినట్టు చెప్తారు. అప్పుడు విష్ణుమూర్తిని బలిచక్రవర్తి లక్ష్మీదేవి వద్దకు పంపినట్టు కథ ఉంది.

**మానవ సంబంధాలకు వారధి గా పండుగ రాఖీ.**

ప్రతి ఒక్కరు రాఖీ పండుగను తమ అనుబంధాలకు ప్రతీకగా జరుపుకుంటారు. హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణ మాసంలో జరుపుకునే ఈ పండుగను మన దేశ వ్యాప్తంగా సోదరులు సోదరీమణులు తమ మధ్య ఉన్న ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకుం టారు. మానవ సంబంధాల మెరుగుదలకు,స మాజంలో ప్రస్తుతం అవసరంగా మారిన మానవ విలువలకు రాఖీ పండుగ అద్దం పడుతుంది.రాఖీ పండుగను రక్తం పంచుకుని పుట్టిన సోదర సోదరీమణుల మధ్యనే జరుపుకోవాలని లేదు.ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు,సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరూ రక్షాబంధనాన్ని కట్టి వారు ఒకరికి ఒకరు అండగా ఉన్నామని చెప్పవచ్చు. మార్కెట్ లో రకరకాల రాఖీల సందడి.. అన్నాచెల్లెళ్ళ హడావిడి రక్షాబంధన్ సందర్భంగా మార్కెట్లో బోలెడన్ని రాఖీల సందడి నెలకొంది.ఈ సంవత్సరం బంగారం,వెండి,రాళ్ళు పొదిగిన రాఖీలకు గిరాకీ బాగా పెరిగింది.మార్కెట్లో సరికొత్త డిజైన్ల రాఖీలు సందడి చేస్తున్నాయి.ఇక పేర్లతో కూడా రాఖీలు తయారు చేయించుకుంటున్న వారు ఉన్నారు. సోదరులపై ప్రేమ అంత తెలిసేలా అందమైన రాఖీలను సోదరీమణులు కొనుగోలు చేస్తున్నారు. ఇక వారిపై ప్రేమను తెలియజేసేలా సోదరులు కూడా వారికి గిఫ్ట్ లు ఇవ్వటానికి ప్లాన్ చేస్తున్నారు.

## మండల వ్యవసాయాధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**





తెలంగాణ రాష్ట్రంలో పలువురు మండల వ్యవసాయాధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. భూక్య మోహన్ (రామగిరి మండలం నుండి మహబూబాబాద్ – జిల్లా కార్యాలయం ఏఓ ), భూక్య రాంబాబు (ఓదెల మండలం నుంచి ఖమ్మం జిల్లా కార్యాలయం ఏఓ), బండి ప్రమోద్ కుమార్ (కమాన్‌పూర్ మండలం నుండి పాలకుర్తి మండలం), చిందం శ్రీకాంత్ (ముత్తారం మండలం నుండి రామగిరి వరకు), గిరి రామకృష్ణ (కాటారం మండలం నుండి కమాన్‌పూర్), సతీష్ (మహాముత్తారం నుండి అంతర్గాన్ మండలం), బండ రాజు (గంగాధర మండలం నుండి ధర్మారం మండలం), ప్రతిభా సులోచన (పెద్దపల్లి జిల్లా కార్యాలయం %ూశీ% నుండి హైదరాబాద్ వ్యవసాయ కమిషనర్ కార్యాలయం), అనూష ( జగిత్యాల నుండి ముత్తారం మంథని మండలం) కు బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.

## డాక్టర్ పై అత్యాచారం పట్ల మౌన నిరసన

**సూర్య, హుజురాబాద్**



కోల్ కత్తా లో డాక్టర్ మౌనిత పై అత్యాచారం సంఘటనను నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్ ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం జరిగింది. వైద్య వృత్తి పవిత్రమైనదని, వైద్యులు దేవుడితో సమానమని, అత్యాచారం జరగడం అవమానసీయామని, అలాంటి సంఘటనలు ప్రతి ఒక్కరూ ఖండించాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, డాక్టర్ కూరపాటి సుస్మిత, మాజీ కౌన్సిలర్ భీమగోని సురేష్, యాదగిరి, ఈశ్వర్ రెడ్డి, సారంగపాణి, జన్నయ్య, బత్తుల రాజలింగం, విద్యానంద్, హనుమంత చారి, రమేష్, వేల్పుల ప్రభాకర్, పంజాల శ్రీధర్ గౌడ్, మొగిళి, సాదుల రవీందర్ బాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి రెండేళ్లకు దొరికిన ఆచూకీ

### - కుటుంబ సభ్యులకు సమాచారం

**సూర్య కోనరావుపేట**

కుటుంబ సమస్యలతో ఇంటి నుండి వెళ్లిపోయిన ఓ వ్యక్తి ఆచూకీని రెండేళ్ల తర్వాత పోలీసులు గుర్తించారు. చందుర్తి సర్కిల్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండాకు చెందిన బానోతు నరేష్ అనే వ్యక్తి 2022 సంవత్సరంలో కుటుంబ సమస్యల కారణంగా ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నరేష్ గురించి ఎలాంటి ఆచూకీ తెలవకపోవడంతో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై శేఖర్ రెడ్డి సిబ్బందితో టీం ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లోని ఒక హోటల్లో పని చేస్తున్నాడని విషయం తెలుసుకొని సిబ్బందిని పంపి నరేష్ తో మాట్లాడారు. కుటుంబ కలహాలతో ఇంటి నుండి వెళ్లిపోయాడని తెలిపాడని అన్నారు.రెండేళ్ల క్రితం ఇంటి నుండి వెళ్లిన నరేష్ ఆచూకీ కనిపెట్టి కుటుంబ సభ్యులకు కల్పించిన సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శేఖర్ రెడ్డి, సిబ్బందిని ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

## మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామానికి మొదటి సారి విచ్చేసిన నూతన మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చెదలు సత్య నారాయణ ను పాత గూడూరు గ్రామ మున్నూరు కాపు సంఘం నేతలు గజ మాల తో ఘనంగా సన్మానించారు, అనంతరం కుల బాండవులతో సమావేశమై కుల సాదక బాదకాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ వానికి అందరూ తరలి రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన శ్రీ శే కొంపెల్లి వెంకటస్వామి సుశీల చిన్న కూతురు స్పందన క్రాంతి కిరణ్ వివాహం ఆదివారం సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరుగగా వివాహానికి హాజరైన మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.కుటుంబ సభ్యులు చందు, ప్రమీల, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆగస్టు 19వ తేదీ (సోమవారం) కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని, వచ్చే సోమవారం ప్రజావాణి యాదవిధిగా కొనసాగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## వైద్య విద్యార్థినికి కొవ్వొత్తులతో నివాళి

**సూర్య జగిత్యాల**



కొలకత్తా ఆర్జికల్ కాలేజీలో పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన సంఘటన దారుణ మని జగిత్యాల జిల్లా మార్కెటింగ్ అసోసి యేషన్ సభ్యులు అన్నారు. జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తాలో వైద్య విద్యార్థినికి కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. దీనికి కారకులైన దోషులను వెంటనే శిక్షించి మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకొని వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుండు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్రి సంతోష్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అంజన్న సహాయ కార్యదర్శి గంగారెడ్డి, ప్రచార కార్యదర్శి సంపత్, కార్యవర్గ సభ్యులు పృథ్వీరాజ్,కార్తీక్,కీర్తి కుమార్,సభ్యులు రవి, రాజేందర్, ఆనంద్, రియాజ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**సూర్య ఎండపల్లి**



బహుజన తొలి రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిస త్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న. పాపన్న తెలంగాణలో అనేక 17వ శతాబ్దానికి చెందిన బహుజన రాజుగా చరిత్ర ఎక్కిన పాపన్న 374 జయంతి సందర్భంగా. ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో వివేకానంద చౌరస్తాలో కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లోసర్దార్ సర్వాయి పాపన్న జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు వెలిచాలా సతీష్ గౌడ్ గుల్లకోట ఎండపల్లి గౌడ సంఘము అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్ తోడేటి రాజయ్య గౌడ్ రాజారాంపల్లి గౌడ సంఘం ఉపాధ్యక్షులు గాజుల విజయ్ గౌడ్ బొంగాని శ్రీనివాస్ గాజుల శ్రీనివాస్ భూసారపు వెంకటేశం బొంగాని శ్రీనివాస్ భూసారపు భీమయ్య మేరుగు అంజయ్య బొంగాని హరీష్ బొంగాని సన్నీ మనోజ్ తనుగుల రాజశేఖర్ మహేష్ పాల్గొన్నారు

## ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

**సూర్య ధర్మపురి:**

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముందస్తు రాఖి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి ని పురస్కరించుకొని ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్ లు సంగనబట్ల సంతోషి, వేముల నాగలక్ష్మి, జక్కుపద్మ, గరిగే అరుణలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతికి రాఖి కట్టి, స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, సీపతి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు విశ్వకర్మ పరిషత్ సభ్యుల వినతి

**సూర్య జగిత్యాల**



అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా విశ్వబ్రహ్మణ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ను విస్తృత పరుస్తూ విశ్వకర్మ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ గా నామకరణం చేసి పరిశ్రమల శాఖకు అనుసంధానం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి బొమ్మన జలంధర్, కోశాధికారి శ్రీకాంత్ చారి, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, నాయకులు శివనూరి రాకేష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తమ నాయకుల పై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

## -ఏసీపీని కోరిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు



**సూర్య-గోదావరిఖని:** నిరుపేదల పక్షాన నిత్యం పోరాడుతూ.. తలదాచుకునేందుకు కనీసం గూడు కూడా లేని ఎంతో మంది నిరుపేదలకు ధర్మబద్ధంగా పోరాడి ఇండ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర కలిగిన సిపిఎం పార్టీపై కొంతమంది అక్కస్సుతో సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేయడాన్ని ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ నాయకులు ఆదివారం గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్‌ని కలిసి ఆరోపణలకు సంబంధించిన అంశాన్ని వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మీడియాతో మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన భూ పోరాటంలో ఇల్లు లేని నిరుపేదలు సుమారు 350 మంది ఇల్లు నిర్మించుకొని గంగానగర్ మల్లు స్వరాజ్యం కాలనీలో నివాసం ఉంటున్నారని, రామగుండం మున్సిపాలిటీ వారు ఎస్.టి.పి నిర్మాణం కోసం స్థల సేకరణ చేసే క్రమంలో పేదలు నిర్మించుకున్న 123 మంది తమ ఇండ్లను కోల్పోయే పరిస్థితి వచ్చిందని వివరించారు. రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ అమెరికా పర్యటనలో ఆయన సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు, మహంకాళి స్వామి తమ పార్టీ ముఖ్య నేతలతో చర్చలు జరిపిన తర్వాత ఇల్లు కోల్పోయే వారికి పునరావాసం కల్పిస్తామని ఖచ్చితమైన హామీ ఇవ్వడంతోనే తాము ఇండ్ల తొలగింపుకు ఒప్పుకోవడం జరిగిందని ఇదంతా అధికారుల సమక్షంలోనే జరిగిందనే విషయాన్ని గుర్తు చేశారు. ఇల్లు కోల్పోతున్న వారికి ఇందిరమ్మ ఇంటి పథకం అమలు చేస్తామని చెప్పడంతో, తమ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో బాధితుల సమక్షంలోనే ఇండ్ల తొలగింపుకు అంగీకరించడం జరిగిందని, ఇందులో ఎటువంటి లోపాయి కార ఒప్పందాలు గానీ, ఎమ్మెల్యేతో తాము కుమ్మక్కైనట్లు, ఇతరత్రా దుష్ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా చేయడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీతో పాటు తమ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని తాము ఏసీపీని కోరినట్లు వారు తెలిపారు. ఏసిపిని కలిసిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యంరావు,ఏ.మహేశ్వరి, ఎం. రామాచారి, మల్లు స్వరాజ్యం కాలనీ బాధితులు క్రాంతి, భాస్కర్, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్

### -మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



బహుజనుల వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజా డల్లో ప్రతి ఒక్కరు నడువాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, కాల్వ శ్రీరాంపూర్, గంగారం, గ్రామా లతో పాటు ఆయా గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలు గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్, నూనెటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డిలు హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలంగాణ ప్రాంత బహుజన వీరుడు ఔరంగజేబును ఓడించి గోల్కొండ కోటను జయించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని వారు కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తూ ఆశయాలను నెరవేర్చ డానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కే విష్ణు, అరెల్లి రమేష్, గొడుగు రాజ కొమురయ్య, మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య, మేడి అశోక్ గౌడ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గుడ్ల సంపత్ శివరామకృష్ణ, తాండ్ర సురేష్, చలిగంటి రామచంద్రం, ఎనగంటి రవి, శ్రీశైలం గౌడ్, గోపగోని శ్రీకాంత్, గోపగొని నారాయణ గౌడ్, కూకట్ల నవీన్, మడ్డి రాజమల్లు, మేడి శ్రీనివాస్, మేడి సతీష్ గౌడ్, ముంజల రాయమల్లు, ఏరుకొండ కొమురయ్య, మేడి ఎల్ల స్వామి, తో పాటు గౌడ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతి వేడుకలు...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



సర్దార్ సర్వాయి. పాపన్నగౌడ్ 374 వ జయంతిని పురస్కరించు కొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంథని వెళ్లే ఫ్లైఓవర్ వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత బహుజన వీరుడు ఔరంగజేబును ఓడించి గోల్కొండ కోటను జయించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, దూలం సతీష్ గౌడ్,గంగాధర బాపు గౌడ్,బుర్ర నరేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి ముత్యం లక్ష్మణ్ గౌడ్,మెట్టు సమ్మయ్య గౌడ్, ముంజ సతీష్ గౌడ్, తీగల రమేష్ గౌడ్, ఉత్కం ప్రదీప్ గౌడ్ సరేంద్ర రాములు యాదవ్ అంజయ్య యాదవ్, పెగడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ గ్రామాన గౌడ సంఘం ఆధ్వర్యంలో

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రం లో మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుక లు ఘనంగా జరిగా. ఈ సందర్భంగా గౌడ కులస్తులు పాపన్న గౌడ్ విగ్రహానికి పులా మాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అశోక్ గౌడ్ తో పాటు పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత బహుజన వీరుడు గోల్కొండ కోటను జయించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. రాజులపై తిరుగుబాటు చేసి బహుజనులకు అండగా నిలబడిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తూ ఆశయాలను నెరవేర్చ డానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి నాగుల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండ కనకయ్య గౌడ్, బండారి మహేందర్ గౌడ్, మండల కోశాదికారి మెరుపుల గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షులు పులి హన్మండ్లు గౌడ్, నాయకులు నల్లగొండ వేణు గౌడ్, చింతల కోటి మహేష్ గౌడ్, మెరుపుల జలేంధర్ గౌడ్,నాగుల వంశీ గౌడ్,నేరెళ్ళ మునీందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, నల్లగొండ శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ అనిల్ గౌడ్, మహేష్ గౌడ్, పులి లక్ష్మణ్ గౌడ్, భూమయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, మండలం లోని వివిధ గ్రామాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులచే శ్రీ ఆదిపరహస్వామికి వెండి తొడుగు

**సూర్య కమాన్‌పూర్**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివారహస్వామి కి భక్తులచే వెండి తొడుగును అందజేశారు. స్వామివారికి వెండి తొడుగును స్వామివారికి తొడిగించారు. స్వామివారికి వెండి అందజేసిన వారిలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కోలేటి నాగభూషణం ఒక కిలో అలాగే ముత్యాల దామోదర్ బిల్ల నాగయ్య పిన్న శ్రీనివాస్ సుధీర్ పొలాల సత్యనారాయణ కొలిపాక వెంకటేశ్వర్లు ఘనపురం వేణు మాచిడి రాజు గుండా కిరణ్ మరియు సింగరేణి సి ఎండి బలరాం నాయక్ సతీమణి శారద సింగరేణి డైరెక్టర్ సతీమణి కళ్యాణి తదితరులు సుమారు 6 కిలోల వెండి తొడుగును అందజేశారు. అలాగే ఈ వెండి తొడుగును ఆలయ ఈవో గోసాల కాంతరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి తొడిగారు. వెండి తొడుగుతో స్వామివారికి కల సంతరించుకుంది.

## ప్రమాదవశాత్తూ వాటర్ హీటర్ షాక్ తో వ్యక్తి మృతి

**సూర్య మేడిపల్లి**

బిమండలంలోని కట్ల కుంట గ్రామంలో తాపీ మేస్త్రీ గా పనిచేస్తున్న నెల్లూరు జిల్లా వాసి గద్దం మాల కొండయ్య48 అనే వ్యక్తి నిన్న కట్ల కుంట గ్రామంలో తాను కిరాయికి ఉండే ఇంటిలో స్నానం చేయటం కోసం నీటిని వాటర్ హీటర్ తో నీటిని వేడిచేస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తూ కరంట్ షాక్ తగిలి మాల కొండయ్య అక్కడికక్కడే మృతిచెందగా ఆదివారం రోజు మృతుని కొడుకు గద్దం మధు ఇచ్చిన పిర్యాదు మేరకు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జే.ఎల్.ఎం టూ ఏ.ఎల్.ఎం పదోన్నతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట విద్యుత్ సెక్షన్ లో పలువురు జూనియర్ లైన్మెన్ (జే.ఎల్.ఎం) టూ అసిస్టెంట్ లైన్మెన్(ఏ.ఎల్.ఎం) గా పదోన్నతులు లభించాయి. తిపిరిశెట్టి రమేష్(రత్నాపూర్), ఈశ్వరోజు ప్రభాకర్ (పన్నూర్), బియ్యాల సంతోష్ (నాగపల్లి), మాదాసు రాకేష్ వర్మ(బేగంపేట), కందుల అంజయ్య(లద్నాపూర్),కోటగిరి కృష్ణమాచారి( బుధవారం పేట), బండి శ్రీనివాస్(ఆదివారం పేట)లు ప్రమోషన్ పొందారు. వారిని ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ కమ్మరి కుంట సతీష్, లైన్ ఇన్స్పెక్టర్,లైన్ మెన్ లు, గోలి సత్యం, ఉప్పు శ్రీనివాస్, మార్గం లింగారెడ్డి,బండారి.మల్లేశం,అన్ మ్యానర్ వేగోళపు. లక్ష్మణ్, రెడ్డి శ్రీనివాస్ లు సన్మానించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్ద బో%శీ%కూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి కార్యక్రమం మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌడ సంఘ కులస్థుల సమక్షంలో కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నాడు మొఘల్ సామ్రాజ్యం గోల్కొండ కోట పై పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల దోపిడీని అరికట్టి దాస్య విముక్తి కొరకు ఎనలేని పోరాటం చేసిన యోధుడు, బలహీన వర్గాలకు భరోసాను కల్పించి గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహనీయుని చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్, నిమ్మల మదునయ్య,కోట శ్రీనివాస్, కోట రాజమౌళి, తుదూరి చంద్రమౌళి, నిమ్మల లచ్చయ్య,నిమ్మల శ్రావణ్, గండి తిరుపతి, కొత్తూరి రాజయ్య,నిమ్మల సతీష్ గౌడ్, నిమ్మల శ్రీనివాస్, నిమ్మల సది, అనిల్,శ్రీరామ్ అభిషేక్, అజిత్ ,కోట వంశి, కోట పవన్, నిమ్మల రవి,వేముల సురేష్,బొంగని వెంకటేష్, బొంగాని రాజు, కొత్తురి ఓదెలు, కోట నర్సయ్య, కల్వల తిరుపతి గౌడ్, నిమ్మల సత్తయ్య, కొత్తూరు రాజమౌళి, దాసరి స్వామి, కొత్తూరు సాయిలు, నిమ్మల సురేష్ గండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సేవలో మహారాష్ట్ర రవాణా కమిషనర్ వివేక్ భీమనవర్

**సూర్య వేములవాడ**

వేములవాడ. శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం మహారాష్ట్ర రవాణా కమిషనర్ వివేక్ భీమనవర్ దర్శించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ప్రోటోకాల్ ఏ ఈ ఓ గజ్వేల్లి రమేష్ బాబు పర్యవేక్షకులు రాజన్ బాబు, పర్యవేక్షకులు తిరుపతి రావులు కమిషనర్ దంపతులకు లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం లోని నిజామాబాద్,ధర్మారం, సుద్దాల,వట్టిమల్ల, కొలనూర్ కొండాపూర్ గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షులు అబ్బసాని శంకర్ గౌడ్ మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తొలిజాతీయ విప్లవవీరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న అని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఊరూరా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తీగల రవీందర్ గౌడ్,దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్,తాళ్లపల్లి శ్రీకాంత్ గౌడ్,వెంగలి వెంకటేశ్వర్లు గౌడ్,అంజయ్య గౌడ్,మేర్గు లక్ష్మణ్ గౌడ్,ముష్టం శ్రీనివాస్ గౌడ్, దేవయ్య గౌడ్,బుర్ర రమేష్ గౌడ్, జవ్వాజి శ్రీను గౌడ్,దిలీప్ గౌడ్,అతికం శ్రీనివాస్ గౌడ్,కాసారపు శ్రీనివాస్ గౌడ్,సతీష్ గౌడ్ ,పవన్ గౌడ్ ,రవీందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ఆర్ఎస్ఎస్ తోనే సాధ్యం

**సూర్య,రాయికల్**

దేశంకోసం,ధర్మంకోసం స్వయం సేవకులు కంకణబద్ధులై ఉండాలని విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకట్ నరసయ్య అన్నారు. రాయికల్ పట్టణములోని స్థానిక విస్డం పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాయికల్ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ రక్షాబంధన కార్యక్రమంలో వక్తగా విశ్రాంత ఉపాధ్యాయుడు తిరుకోవెల వెంకట నరసయ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ఈ విశ్వంలో కొన్ని లక్షల జీవకోటి ప్రాణులలో మానవ పుట్టుక ఉత్తమమైనదని, మానవునికి భగవంతుడు ఆలోచించే జ్ఞానం ఇచ్చాడు. ఆ జ్ఞానాన్ని భరతభూమి కోసం, సనాతన హిందూధర్మం ను, ప్రాచీన ఆచారాల,



సాంప్రదాయాలను పాటించి,ఆచరించుట మానవ జీవితం అని,లేదంటే మానవ రహిత జీవితమని ఆయన అన్నారు. 1925 వ సం:లో సనాతన హిందూ ధర్మరక్షణకై,దేశహితం కోసం డాక్టర్ కేశవరాం బలిరాం పంత్ హెడ్గేవర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను స్థాపించారన్నారు. స్వయంసేవకులు అనుక్షణం దేశంకోసం, సమాజహితం కోసం, హిందూధర్మ రక్షణకై కంకణ బద్దులై ఉండాలని ఆర్.ఎస్.ఎస్ నిర్మాణ యుగదృష్ట పరమపూజనీయ డాక్టర్ హెడ్గేవర్ స్వయం సేవకులకు శాఖలో రక్షాబంధన కార్యక్రమాన్ని నిర్వహించేవారని,డాక్టర్ జి స్వయం సేవకులు దేశ రక్షలు కట్టుకొని ప్రపంచంలో భారత్ ను 'విశ్వగురువు' స్థానంలో ఉంచడానికి దీక్షబూనాలని ఆనాడే సూచించారన్నారు. అనంతరం శాఖలో స్వయం సేవకులు ఒకరినొకరు నేను నీకు రక్ష, నీవు నాకురక్ష మనఇద్దరం కలిసి దేశానికి,ధర్మానికి రక్ష అని రక్షలు (రాఖీలు)కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ రాయికల్ ఖండ కార్యవాహ వి. స్వామి యాదవ్,జిల్లా సమరసత బాధ్యులు టి. రవీందర్, కె.మల్లారెడ్డి, గాజంగి అశోక్, జి. గంగాధర్,స్వయం సేవకులు,ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళపై దాడిని ఖండిస్తూ ధర్నా

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న దళిత మహిళ కార్మికురాలు జనగామ స్వప్న పై ఏఐటీయూసీ నాయకుడు మడ్డి ఎల్లయ్య, అతని అనుచరులు దాడి చేసి గాయ పరిచిన ఘటనను నిరసిస్తూ ఆదివారం పట్టణంలో దళిత మహిళా సంఘాల ప్రతినిధులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వప్న పై హత్యాయత్నం చేసిన సదరు నిందితులపై హత్యా నేరం కేసు నమోదు చేసి చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 14న అర్ధరాత్రి ఒక పథకం ప్రకారం వితంతువైన దళిత మహిళా కార్మికురాలు స్వప్న పై సింగరేణిలో గుర్తింపు సంఘం హోదా ముసుగులో మడ్డి ఎల్లయ్య, అతని అనుచరులు దాడి చేస్తూ.. బూతులు తిడుతూ.. ఇష్టం వచ్చిన విధంగా కొట్టడం పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిలో ప్రధాన నిందితుడైన మడ్డి ఎల్లయ్య ను ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం సరి అయింది కాదని, పోలీసులు, చట్టంపై తమకు నమ్మకం, విశ్వాసం ఉందని దళిత మహిళపై జరిగిన దాడిని పోలీసులు సీరియస్ గా తీసుకోవాలని కోరారు. దాడి చేయడమే కాకుండా ఇంకా బాధితురాలికి అండగా నిలిచే వారిని భయభ్రాంతులకు గురిచేయడం సరి అయింది కాదని, పోలీసులు వెంటనే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మరో మారు డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరగకపోతే మానవ హక్కుల కమిషన్, మహిళ కమిషన్, ఎస్సీ కమిషన్, రాష్ట్ర డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తి ని కలిసి బాధితురాలికి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ ధర్నాలో బాధితురాలు జనగామ స్వప్న, దళిత సంఘం నాయకురాళ్ళు మద్దెల భవాని, కల్లేపల్లి శిరీష తదితరులతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రం లో మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుక లు ఘనంగా జరిగా. ఈ సందర్భంగా గౌడ కులస్తులు పాపన్న గౌడ్ విగ్రహానికి పులా మాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అశోక్ గౌడ్ తో పాటు పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత బహుజన వీరుడు గోల్కొండ కోటను జయించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. రాజులపై తిరుగుబాటు చేసి బహుజనులకు అండగా నిలబడిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తూ ఆశయాలను నెరవేర్చ దానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, జిల్లా సహయ కార్యదర్శి నాగుల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండ కనకయ్య గౌడ్, బండారి మహేందర్ గౌడ్, మండల కొశాదికారి మెరుపుల గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షులు పులి హన్మండ్లు గౌడ్, నాయకులు నల్లగొండ వేణు గౌడ్, చింతల కోటి మహేష్ గౌడ్, మెరుపుల జలేంధర్ గౌడ్,నాగుల వంశీ గౌడ్,నేరెళ్ళ మునీందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, నల్లగొండ శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ అనిల్ గౌడ్, మహేష్ గౌడ్, పులి లక్ష్మణ్ గౌడ్, భూమయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, మరియు మండలం లోని వివిధ గ్రామాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులు గుర్రం రవి అధ్యక్షతన గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలివేరి నారాయణ గౌడ్,పులి వెంకటేష్ గౌడ్ లు మాట్లాడుతూ 374 సంవత్సరాల క్రితం ఒక మహావీరుడికి జన్మనిచ్చింది ఈ నేల వీర తెలంగాణ. ఇక నుండి ఈ నేల మీద మొఘలుల దొరల దురాగతాలు ఇక చెల్లవని, తెలంగాణ రాబిన్ హుడ్, సామాజిక విప్లవకారుడు, బహుజన చక్రవర్తి మొఘల్ చక్రవర్తి అయిన ఔరంగజేబు సైన్యానికి, జమీందార్లకు, జాగీర్ దారులకు, తాబేదారులకు, దొరలకు వ్యతిరేకంగా 15 వేల మంది సైన్యంతో పోరాటం చేసి భారత దేశంలోనే మొట్టమొదటిగా సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలుస్తారు ఈ సందర్భంగా పాపన్నకృషిని, పోషించిన చారిత్రక పాత్రను స్మరించుకున్నారు. కులమతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాడడం గొప్ప విజయమన్నారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్ర లో నిలిచి పోయిందన్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల, వడ్డె లింగాపూర్ గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఇటిక్యాల గ్రామ ంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా,అన్ని వర్గాలను పాపన్న గౌడ్ ఏకం చేశారని అన్నారు. గౌడ కులస్తుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. అలాగే వడ్డెలింగపూర్ గ్రామంలో గౌడ కులస్థులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రవ ంలో గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నరస గౌడ్,మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్, నాయకులు సామల్ల వేణు,గంగారెడ్డి,ఆదిరెడ్డి, మహిపతి రెడ్డి,స్వామి రెడ్డి,రాజేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు అనుపురం సత్తయ్య గౌడ్, కోశాధికారి నాయిని రాజు గౌడ్,గౌడ సంఘ సభ్యులు,కౌండిన్య యూత్ అధ్యక్షులు నాయిని రాజాశేఖర్ గౌడ్, వడ్డలింగాపూర్ గ్రామంలో గౌడ సంఘం నాయకులు రాజం, మహేష్, సాయిరాజ్ గౌడ్, తిరుపతి ,రమేష్,ం ాజన్న,రా జు,వెంకన్న ,కిషోర్. వెంకటేష్, వ ఋరళి,మహేష్,శేఖర్,మల్లేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ సంబరాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆదివారం మహిళా కార్యకర్తలు రాఖీ కట్టారు. జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, తాటిపర్తి చరిష్మా రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత శ్రీనివాస్ రాఖీ కట్టారు. రజిత, స్వప్న, సాగరిక వివిధ హోదాలో ఉన్న మహిళా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆగస్టు 19వ తేదీ (సోమవారం) కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని, వచ్చే సోమవారం ప్రజావాణి యాదవిధిగా కొనసాగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## వైద్య విద్యార్థినికి కొవ్వొత్తులతో నివాళి

**సూర్య జగిత్యాల**

కొలకత్తా ఆర్జికల్ కాలేజీలో పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన సంఘటన దారుణమని జగిత్యాల జిల్లా మార్కెటింగ్ అసోసి యేషన్ సభ్యులు అన్నారు. జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తాలో వైద్య విద్యార్థినికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. దీనికి కారకులైన దోషులను వెంటనే శిక్షించి మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకొని వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుండు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సంతోష్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అంజన్న సహాయ కార్యదర్శి గంగారెడ్డి, ప్రచార కార్యదర్శి సంపత్, కార్యవర్గ సభ్యులు పృథ్వీరాజ్,కార్తీక్,కీర్తి కుమార్,సభ్యులు రవి, రాజేందర్, ఆనంద్, రియాజ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయముల సముదాయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఆదివారం వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు సర్వాయి పాపన్న గౌడ్ ఒక గౌడ కులంలో వరంగల్ జిల్లాలో జన్మించాడు. గీత కార్మిక వృత్తి చేపట్టి ఆనాటి సంఘీక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను గమనించి మొఘల్ చక్రవర్తులతో పోరాడాడు. సర్వాయి పాపన్న గౌడ్ ఛత్రపతి శివాజీ కీ సమాకాలీకుడు. గోల్కొండ కూతుబషాహీ రాజవంశానికి చెందిన తురుష్క సైన్యానికి వ్యతిరేకంగా ముస్లిం ఆధిపత్యాని అంతం చేయాలనీ తాను స్వంతగా దాదాపు 10000 గేరిల్లా సైన్యంతో మొగలు సైన్యం పై దాడి చేసి 1675లో సర్వాయి పేరిట తన రాజ్యాన్ని స్థాపించాడు. సర్వాయి పాపన్న ఎల్లమ్మ కు పరమ భక్తుడు. కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. ఇలా సర్వాయి పాపన్న గౌడ్ తన గౌడ కులస్థులకే కాకుండా యావత్తు తెలంగాణ ప్రజలకి భుక్తి కోసం, విముక్తి కోసం పోరాటాలు చేసి నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచాడు. సర్దార్ సర్వాయి పాపన్న ముఖ చిత్రంతో కేంబ్రిడ్జి యూనివర్సిటీ రెండు పుస్తకాల్లో చరిత్రని ముదరించిందని పాపన్న గౌడ్ గొప్పతనాన్ని అదనపు కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారుల బృందాలు పాల్గొని తమ గానంతో పాపన్న గౌడ్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన శ్రీ శే కొంపెల్లి వెంకటస్వామి సుశీల చిన్న కూతురు స్పందన క్రాంతి కిరణ్ వివాహం ఆదివారం సాయిరాం ఫంక్షన్ హల్ లో జరుగగా వివాహానికి హాజరైన మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు చందు, ప్రమీల, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

